
PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com


Published From : Rangareddy VOLUME : 01 Issue : 257 Monday 7-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet




## మూడేళ్లలో డ్రగ్స్ రహిత భారత్

- 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యం
- నాలుగు స్థాయిల్లో నార్కో సమన్వయ కేంద్రాలు
- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లు
- ఎన్‌సీబీ పునర్వ్యవస్థీకరణ.. నిదాన్ పోర్టల్‌తో జాతీయ డేటాబేస్
- చిన్న ప్యాకెట్ పట్టుబడినా మొత్తం నెట్‌వర్క్ వెలికితీత
- 2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల ధ్వంసం
- 36 దేశాల నుంచి 274 మంది నేరస్థులను భారత్‌కు తీసుకొచ్చాం
- నక్సలిజం తరహాలో డ్రగ్స్ ముప్పును అంతం చేస్తాం: అమిత్ షా



02

## మెట్రో రంగంలో భారత్ మరో మైలురాయి

- రెండేళ్లలో అమెరికాను దాటనున్న భారత్
- చైనా తర్వాత రెండో స్థానంపై కన్ను
- 26 నగరాలకు విస్తరించిన మెట్రో సేవలు
- 1,170 కిలోమీటర్లకు చేరిన మెట్రో నెట్‌వర్క్
- 12 ఏళ్లలో ఐదు రెట్లు పెరిగిన నెట్‌వర్క్
- కొత్త ప్రాజెక్టులతో మరింత వేగంగా విస్తరణ
- ప్రపంచంలో మూడో స్థానంలో భారత్
- నిర్మాణంలో ఉన్న మార్గాలతో పెరగనున్న నెట్‌వర్క్



02

# నేటి నుంచి అసెంబ్లీ

**ఉదయం 10 గంటలకు ఉభయ సభల ప్రారంభం**

- తొలుత ప్రశ్నోత్తరాలు.. ఆ తర్వాత కీలక నివేదికలు
- పీఎం శ్రీ, సమగ్ర శిక్ష వార్షిక నివేదికలు ప్రవేశపెట్టనున్న సీఎం
- హైదరాబాద్ మెట్రో రైల్ నివేదికలకూ సభలో చోటు
- సభ ఎన్నిరోజులు నిర్వహించాలనేది నేడు బీఏసీ భేటీలో నిర్ణయం
- ఈ నెల 11 వరకే సమావేశాలు కొనసాగే అవకాశం
- వరుస సెలవులతో ముందుగానే ముగించే యోచన
- మాజీ ఎమ్మెల్యేలకు సంతాపం తెలిపే అంశంపై ఉత్కంఠ
- సీడబ్ల్యూసీ భేటీకి సీఎం హాజరవుతారా?
- తెలంగాణ--ఏపీ నదీజలాల అంశాలపై చర్చకు అవకాశం
- ఒకే ప్రాంగణంలో శాసనసభ, మండలి
- 24 ఏళ్ల తర్వాత జూబ్లీహాల్‌కు వీడ్కోలు
- పార్లమెంట్ తరహాలో సెంట్రల్ హాల్ ఏర్పాటు
- మీడియా అనుమతిపై కొనసాగుతున్న సందిగ్ధత

**తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. శాసనసభ, శాసనమండలి తొలిసారిగా ఒకే ప్రాంగణంలో కొలువుదీరనున్న ఈ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష, పీఎం శ్రీ పథకాలతోపాటు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించిన వార్షిక నివేదికలను సభలో ప్రవేశపెట్టనున్నారు. అనంతరం బీఏసీ సమావేశమై సభ నిర్వహణ రోజులపై నిర్ణయం తీసుకోనుంది. మూడు రోజుల వరుస సెలవుల నేపథ్యంలో ఈ నెల 11 వరకే సమావేశాలు జరిగే అవకాశం ఉంది.**

హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన శాసనమండలి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన శాసనసభ ఆరంభం కాను న్నాయి. ఉభయ సభల్లో తొలుత ప్రశ్నోత్తరాలను చేపట్టనున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి... తెలంగాణ సమగ్ర శిక్ష (టీ.ఎస్.ఎస్), పీఎం శ్రీ పథకంతోపాటు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు సంబంధించి 2013 ఆర్థిక సంవత్సరం నుంచి 2018 వరకు వార్షిక నివేదికను సభలో ప్రవేశపెట్టనున్నారు.

-మిగతా 2 లో





## జీతం తీసుకుంటూ అసెంబ్లీకి
# ఎందుకు రారు

- ప్రతిపక్ష హోదాను అపహాస్యం చేస్తున్న కేసీఆర్
- తక్షణం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయండి
- మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ డిమాండ్
- బీఆర్ ఎస్ పదేండ్ల పాలన.. కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలనపై చర్చకు సిద్ధమంటూ సవాల్
- హాజరైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, అజారుద్దీన్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు

హైదరాబాద్

ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీకి రాని బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్... ఆ హోదాను అపహాస్యం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న ఆయన సభకు రాకపోవటం అత్యంత శోచనీయమని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో తక్షణం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ ఆయన కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. ఇదే అంశంపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు సారథ్యంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ రెడ్డి, మాజీ ఎంపీలు మధుయాష్కీ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...'పదేండ్ల పాలనలో

-మిగతా 2 లో



02

## కొత్త ప్రపంచ పటంపై భారత్ అభ్యంతరం

- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను అధికారిక పటం ప్రకారమే చూపాలి
- ఐరాస ప్రతిపాదనపై విదేశాంగ శాఖ స్పష్టీకరణ
- సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలపై నిర్ణయాలేవీ లేవు
- దేశాల వాస్తవ భూభాగ వైశాల్యాన్ని చూపడమే లక్ష్యం
- భారత భూభాగాన్ని తప్పుగా చూపించే అవకాశం ఉందని ఆందోళన
- సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపై భారత్ స్పష్టమైన వైఖరి
- భూభాగ వైశాల్యం ఆధారంగా రూపొందించే పటానికి భారత్ మద్దతు



02

## అమెరికాలోనూ 'సర్'..

- ఓటర్ల జాబితాల సమీక్షకు ట్రంప్ సర్కారు సిద్ధం
- 10 లక్షల మంది భారత సంతతి ఓటర్లపై తొలగింపు ముప్పు?
- ఓటర్ల జాబితాల సమగ్ర పరిశీలనకు రూ.125 కోట్ల నిధులు
- నవంబర్ మధ్యంతర ఎన్నికల్లోపు ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యం
- బాధ్యతను ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ)కి అప్పగించిన ట్రంప్
- 50 రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల పరిశీలన, నవీకరణ
- ప్రభుత్వ రికార్డులతో ఓటర్ల సమాచారాన్ని సరిపోల్చనున్న కంప్యూటర్లు
- వివరాల్లో తేడాలుంటే పునఃపరిశీలన.. తొలగింపునకు అవకాశం



02

## ఇజ్రాయిల్‌పై భారీ దాడికి ఇరాన్ వ్యూహం

- హిజ్బుల్లా, హమాస్, హూతీలతో సమన్వయం
- అన్ని వైపుల నుంచి ఏకకాలంలో దాడికి ప్లాన్
- 2023 దాడి కంటే తీవ్రంగా ఉండొచ్చని హెచ్చరిక
- ఇరాన్--హమాస్ మధ్య బలపడుతున్న సంబంధాలు
- ఇజ్రాయిల్‌పై ప్రతీకారానికి ప్రత్యేక బృందాలు
- మిత్రదేశాల కమాండర్లతో ఐఆర్‌జీసీ చర్చలు
- క్షిపణులు, డ్రోన్ల ఉత్పత్తికి మరింత వేగం
- అణు సామర్థ్యాల పునరుద్ధరణపై ఇరాన్ దృష్టి



## ఉద్యోగుల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

- ఈహెచ్ఎస్ అమల్లో రాజీ లేదు : భట్టి
- ఉద్యోగుల ఆరోగ్యమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం
- ఆరోగ్య కార్డుల జారీని వేగవంతం చేయాలి
- 354 ప్రైవేటు ఆస్పత్రుల్లో ఈహెచ్ఎస్ సేవలు
- మరిన్ని ఆస్పత్రులను చేర్చేందుకు చర్యలు
- ఉద్యోగ సంఘాల సూచనలతో పథకం రూపకల్పన
- దశాబ్దాల సమస్యకు మానవీయ పరిష్కారం
- పథకం అమలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ
- ఉద్యోగులు, కుటుంబాల ఆరోగ్య భద్రతకు భరోసా
- ఈహెచ్ఎస్ విజయవంతం చేయడం అందరి బాధ్యత

హైదరాబాద్

ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం పట్ల ఎంతో పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని మహాత్మా జోతిబాపూలే ప్రజాభవన్‌లో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ట్రస్ట్ బోర్డు (ఈహెచ్‌సీటీ) సభ్యులు, ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, వారి

-మిగతా 2 లో

# జల యుద్ధానికి సిద్ధం కండి

కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై సర్కార్‌ను నిలదీయండి



- సాగునీటి సమస్యలపై అసెంబ్లీని స్తంభింపజేయండి
- లక్షల మందితో ప్రత్యక్ష కార్యాచరణ రూపొందిస్తాం
- 22ఏ భూములు, నిరుద్యోగం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రశ్నించాలి
- ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్

**అసెంబ్లీ సమావేశాల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'జలయుద్ధం'కు పిలుపునిచ్చారు. కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులతోపాటు సాగునీరు, తాగునీటి సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉభయ సభల్లో నిలదీయాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. సాగునీటి అంశంపై అసెంబ్లీని స్తంభింపజేయడంతోపాటు 22ఏ భూములు, నిరుద్యోగం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ఎండగట్టాలని సూచించారు. త్వరలో లక్షలాది మందితో ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని కేసీఆర్ ప్రకటించారు.**

హైదరాబాద్,

తెలంగాణకు సాగునీటి విషయంలో జరుగుతున్న అన్యాయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు 'జలయుద్ధం'కు సిద్ధం కావాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఎర్రవెల్లిలో శాసనసభ్యులతో సమావేశమైన ఆయన... కాళేశ్వరం, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు సాగునీరు, తాగునీటి సమస్యలపై ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలని సూచించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్నవన్నీ దుష్ప్రచారాలేనని, కుట్రపూరితంగా నీటిని ఎత్తిపోసే

-మిగతా 2 లో

వార్త సంధ్య

## ఇజ్రాయిల్‌పై భారీ దాడికి ఇరాన్ వ్యూహం



**-హిజ్బుల్లా, హమాస్, హూతీలతో సమన్వయం**
**-అన్ని వైపుల నుంచి ఏకకాలంలో దాడికి ప్లాన్**
**-2023 దాడి కంటే తీవ్రంగా ఉండొచ్చని హెచ్చరిక**
**-ఇరాన్–హమాస్ మధ్య బలపడుతున్న సంబంధాలు**
**-ఇజ్రాయిల్‌పై ప్రతీకారానికి ప్రత్యేక బృందాలు**
**-మిత్రదేశాల కమాండర్లతో ఐఆర్‌జీసీ చర్చలు**
**-క్షిపణులు, డ్రోన్ల ఉత్పత్తికి మరింత వేగం**
**-అణు సామర్థ్యాల పునరుద్ధరణపై ఇరాన్ దృష్టి**

టెహ్రాన్:
అమెరికాతో కలిసి..తమ దేశంపై యుద్ధోన్మాదానికి దిగిన ఇజ్రాయిల్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ ఎదురు చూస్తోంది. తమ దేశాధినేతల మరణానికి కారణమైన వారిని అంతం చేసేందుకు పలుమార్లు హెచ్చరించింది. ఈ క్రమంలో ఇజ్రాయిల్ నిఘా వర్గాలు కీలక విషయాలు వెల్లడించాయి. తమ దేశంపై భారీ స్థాయిలో దాడులు చేపట్టడానికి ఇరాన్ ప్రణాళిక రచిస్తున్నట్లు ఇజ్రాయిల్ నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అన్ని వైపుల నుంచి ఏకకాలంలో తమను లక్ష్యం చేసుకోవడానికి ఇరాన్.. హిజ్బుల్లా, హమాస్, హూతీలు, ఇరాక్‌లోని సాయుధ ముఠాల తో జట్టు కడుతోందని ఆరోపించింది. భవిష్య త్తులో జరగబోయే ఈ దాడి 2023 అక్టోబర్ 7న హమాస్ దాడికంటే తీవ్రంగా ఉండే అవకాశం ఉందని తెలిపాయి. ఇందులో భాగంగా ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ తన బలగాలను లెబనాన్‌లోని హెజ్బుల్లా, హమాస్, యెమెన్‌లోని హూతీలతో కలిపి మోహరించాలని భావిస్తున్నట్లు వెల్లడించాయి. దీంతో ఇజ్రాయిల్ ప్రధాని వెన్నులో వణుకు పుట్టిస్తోంది.

నిఘా వర్గాల ప్రకారం.. 2023 అక్టోబర్ 7న హమాస్ అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయింది. దీంతో ఈసారి మిత్రదేశాలతో కలిసి.. ఇజ్రాయిల్‌పై దాడులకు ప్రణాళికలు రచిస్తోంది. ఇజ్రాయిల్‌లోని అనేక ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేయాలనేది వారి ప్లాన్. ఈ పరిస్థితులకు హమాస్ నాయకత్వంలో వచ్చిన మార్పు కూడా ఓ కారణం. జులైలో హమాస్ అత్యున్నత నాయకుడిగా ఎన్నికైన ఖలీల్ అల్-హయ్యాకు ఇరాన్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో ఇజ్రాయిల్‌పై పగ తీర్చుకోవడానికి ఇరువురు ఏకమయ్యాయి. ఈ దాడి కోసం ఇరాన్ కొన్ని బృందాలను, సమన్వయ యంత్రాంగాలను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**మరింత వేగంగా ఆయుధాల ఉత్పత్తి**

ఇజ్రాయిల్‌తో ఘర్షణను విస్తరించడంపై హిజ్బుల్లా, హూతీలు, ఇరాకీ మిలిషియాలలోని కమాండర్లతో ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. ఐఆర్‌జీసీకి చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు, ఖుద్స్ ఫోర్స్ సీనియర్ అధికారులు, ఇతర కమాండర్లతో కాన్ఫరెన్స్ కాల్స్ నిర్వహించారు. అలాగే ఇరాన్ సలహాదారులు కూడా క్షేత్రస్థాయిలో వారితో కలిసి పనిచేశారు. అదే సమయంలో క్షిపణులు, డ్రోన్ల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి, దెబ్బతిన్న అణు సామర్థ్యాలను పునరుద్ధరించడానికి ఇరాన్ ప్రయత్నిస్తోంది.

# నేటి నుంచి అసెంబ్లీ

మొదటి తరువాయి

ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి రేండ్ల తిరుపతి బులెటిన్ విడుదల చేశారు. అనంతరం సభా వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశమై సభను ఎన్నిరోజులు నడపాలనే దానిపై చర్చించి, నిర్ణయం తీసుకుంటుంది. అయితే ఈనెల 11 వరకే సభ కొనసాగే అవకాశాలున్నాయని సమాచారం. ఆ తర్వాత వరసగా మూడు రోజుల(రెండో శనివారం, ఆదివారం, సోమవారం వినాయక చవితి)పాటు వరసగా సెలవులు రానుండటమే దీనికి కారణమని అసెంబ్లీ కార్యదర్శి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

కాగా ఇటీవల మరణించిన మాజీ ఎమ్మెల్యేలు కొమ్మిడి నర్సింహారెడ్డి (భువనగిరి), పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట)లకు శాసనసభ సంతాపం తెలపాల్సి ఉంది. కానీ అసెంబ్లీ కార్యదర్శి విడుదల చేసిన బులెటిన్‌లో ఆ ప్రస్తావనేదీ లేదు. అంటే తొలిరోజు గాకుండా ఆ తర్వాత వారికి సంతాపాన్ని తెలిపే అవకాశముందా? లేదా? అనేది చూడాలి. మరోవైపు ఢిల్లీలో సోమవారం నిర్వహించబోయే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ఆ భేటీలో తెలంగాణ, ఏపీకి సంబంధించిన నదీ జలాలపై చర్చ జరిగే అవకాశమున్న నేపథ్యంలో అది అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ?

ఒకే ప్రాంగణంలో శాసనసభ, మండలి...

ఈసారి అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇప్పటి వరకూ పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీహాల్ లో కొనసాగిన శాసనమండలి, శాసనసభ భవనం పక్కనే కొలువుదీరనుంది. పాత శాసనసభ భవనం, గతంలో టీడీఎల్పీకి ఉపయోగించుకున్న భవనాలకు మరమ్మతులు చేసిన ప్రభుత్వం... వాటిని కౌన్సిల్ కు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హయాం నుంచి ఇప్పటిదాకా 24 ఏండ్లపాటు జూబ్లీహాల్‌లో కొనసాగిన శాసనమండలి, ఇప్పుడు శాసనసభ పక్కకే రానుంది. రెండు సభల మధ్యనున్న లాంజ్‌ను పార్లమెంటులో మాదిరిగా సెంట్రల్ హాల్‌లాగా ఉపయోగించనున్నారు. ఈ రీత్యా మీడియా ప్రతినిధులను గతంలో మాదిరిగా లోనికి అనుమతిస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది

# మూడేళ్లలో డ్రగ్స్ రహిత భారత్

**-2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యం**
**-నాలుగు స్థాయిల్లో నార్కో సమన్వయ కేంద్రాలు**
**-రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లు**
**-ఎన్‌సీబీ పునర్వ్యవస్థీకరణ.. నిదాన్ పోర్టల్‌తో జాతీయ డేటాబేస్**
**-చిన్న ప్యాకెట్ పట్టుబడినా మొత్తం నెట్‌వర్క్ వెలికితీత**
**-2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల ధ్వంసం**
**-36 దేశాల నుంచి 274 మంది నేరస్థులను భారత్‌కు తీసుకొచ్చాం**
**-నక్సలిజం తరహాలో డ్రగ్స్ ముప్పును అంతం చేస్తాం: అమిత్ షా**

పనాజీ



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదివారం గోవాలో మీడియాతో మాట్లాడుతూ, 2029 నాటికి భారతదేశాన్ని పూర్తిగా మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. మాదకద్రవ్యాలు లేని యువశక్తి 2047 నాటికి వికసిత భారత్ను నడిపిస్తుందనేది ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. నక్సలిజం, ఉగ్రవాదం వంటి ముప్పులను ఎలా అరికట్టామో, అదే పద్ధతిలో మాదకద్రవ్యాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతా మని ధీమా వ్యక్తం చేశారు. 2014కు ముందు మాదకద్రవ్యాలపై పోరాటం చిన్న చిన్న విభాగాల్లో, ఒంటరిగా సాగేదని, ఏజెన్సీలు చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవని అమిత్ షా గుర్తు చేశారు. డ్రగ్స్ పై ఈ పోరాటాన్ని జాతీయ భద్రతా ప్రాధాన్యతగా మోదీ ప్రభుత్వం మార్చిందని చెప్పారు.

నాలుగు స్థాయిల్లో నార్కో సమన్వయ కేంద్రాలు

2019లో నాలుగు స్థాయిల నార్కో సమన్వయ కేంద్రం ఏర్పాటు చేశారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదకద్రవ్య నిరోధక టాస్క్ ఫోర్స్లను ఏర్పాటు చేశారు. మాదకద్రవ్య నియంత్రణ బ్యూరోను పునర్వ్యవస్థీకరించి బలోపేతం చేశారు. నిదాన్ పోర్టల్ ద్వారా నేరస్థుల జాతీయ డేటాబేస్ సృష్టించారు. 1933 మానస్ హెల్ప్ లైన్ ప్రారంభించి బాధితుల యువతకు పునరావాసం అందిస్తున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు.

చిన్న ప్యాకెట్ తో నెట్వర్క్ వెలికితీత

కార్యాచరణ ప్రణాళిక నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉంది. మేధస్సు, కార్యాచరణ ఆధారిత అమలు, సింథటిక్ మాదకద్రవ్యాలు, పూర్వగామి రసాయనాల నియంత్రణ, డిమాండ్ తగ్గింపు, హాని తగ్గింపు, సామర్థ్య నిర్మాణం, సమన్వయం. దిగువ నుంచి పైకి, పై నుంచి కిందికి దర్యాప్తు విధానం అవలంబిస్తున్నారని అమిత్ షా తెలిపారు. చిన్న ప్యాకెట్ స్వాధీనం చేసుకున్నా మొత్తం నెట్వర్క్ను వెలికితీస్తారు. సరిహద్దుల్లో పెద్ద సరుకు పట్టుకున్నా వినియోగదారు వరకు జాడ వెతుకుతారని కేంద్ర మంత్రి చెప్పారు.

# జీతం తీసుకుంటూ అసెంబ్లీకి ఎందుకు రారు

మొదటి తరువాయి

బీఆర్ ఎస్ రాష్ట్రానికి ఏం ఒరగబెట్టిందో.. రెండున్నరేండ్లలో కాంగ్రెస్ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందో చర్చించేందుకు మేం సిద్ధం.. మీరు సిద్ధమా...?' అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు.

**బీఆర్ ఎస్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు...**



గత ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఆశీర్వదించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్?కు ప్రతిపక్ష బాధ్యత ఇచ్చారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానిది కీలక పాత్ర అని చెప్పారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఇస్తే ఆయన అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందుకే ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని కేసీఆర్ ను నిలదీశారు. అధికారం ప్రజలిచ్చే కానుకని, వారి ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగానే తమ ప్రజాపాలన కొనసాగుతోందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ప్రజలకిచ్చిన మాటకు కట్టుబడి అనేక హామీలను అమలు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లిస్తామని చెప్పి ముఖం చాటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు భిన్నంగా ఇండ్లు లేని వారికి ఇండ్లు కట్టించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులకు చదువుతో పాటు సంస్కారం అవసరమని హితవు పలికారు. పదేండ్ల కాలంలో విదేశీ పెట్టుబడులు ఏ మేరకు తెచ్చారో చెప్పాలని నిలదీశారు.తాము రెండున్నరేండ్లలో రూ.లక్షా 78వేల కోట్లు విదేశీ పెట్టుబడులతోపాటు గ్లోబల్ సమ్మిట్‌తో రూ. ఐదు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. 70వేలకు పైగా ఉద్యోగాలను ఇచ్చామని, ఇంకో రెండున్నరేండ్లలో మరిన్ని ఉద్యోగాలు ఇచ్చితీరుతామని హామీనిచ్చారు. ఉద్యమకారులు గద్దర్, అందెశ్రీని కేసీఆర్ విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తమ ప్రభుత్వం వారిని సముచితంగా గౌరవించిందని గుర్తు చేశారు. కుల సర్వేతో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని వివరించారు. బీజేపీ నేతలు తమ ప్రభుత్వం గురించి వ్యంగంగా మాట్లాడటం తప్ప వారు రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. కేసీఆర్?ను కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ రావు అసెంబ్లీకి రాకుండా అడ్డుకుంటున్నారా? అని ఎద్దేవా చేశారు. ఒకవేళ అల్లుడు, కొడుక్కి అవకాశం ఇవ్వాలనుకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకోవాలని కేసీఆర్ కు సలహానిచ్చారు.

గత బీఆర్ఎస్ పాలనలో ధనిక రాష్ట్రమైన తెలంగాణ అప్పులపాలైందని వాపోయారు. ఆ ప్రభుత్వం రూ. ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిందని, ఈ క్రమంలో తాము ఓ వైపు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యా, వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కేసీఆర్ వైద్య రంగాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. స్కిల్ యూనివర్శిటీతో యువతలో నైపుణ్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును తొక్కిపెట్టి ఆయా తరగతుల నోటికాడి కూడును లాక్కుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మెడలు వంచైనా సరే... బీసీల గణనను కులగణనలో చేర్పిస్తామని చెప్పారు.

# అమెరికాలోనూ 'సర్'..

**-ఓటర్ల జాబితాల సమీక్షకు ట్రంప్ సర్కారు సిద్ధం**
**-10 లక్షల మంది భారత సంతతి ఓటర్లపై తొలగింపు ముప్పు?**
**-ఓటర్ల జాబితాల సమగ్ర పరిశీలనకు రూ.125 కోట్ల నిధులు**
**-జాతీయ ఓటర్ల డేటాబేస్ సిద్ధం చేసే ప్రక్రియ**
**-నవంబర్ మధ్యంతర ఎన్నికల్లోపు ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యం**
**-బాధ్యతను ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ)కి అప్పగించిన ట్రంప్**
**-50 రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల పరిశీలన, నవీకరణ**
**-ప్రభుత్వ రికార్డులతో ఓటర్ల సమాచారాన్ని సరిపోల్చనున్న కంప్యూటర్లు**
**--వివరాల్లో తేడాలుంటే పునఃపరిశీలన.. తొలగింపునకు అవకాశం**
**-10 లక్షల మంది భారత సంతతి పౌరులపై వేలాడుతున్న కత్తి**



వాషింగ్టన్

భారత్‌లోని 'సర్' (ప్రత్యేక సమగ్ర సమీక్ష) లాగా అమెరికాలో ఓటర్ జాబితాలను నిశితంగా పరిశీలించడాన్ని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించారు. ఇందుకోసం సుమారు రూ.125 కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా ఓటర్ జాబితాలను పరిశీలించి జాతీయ ఓటర్ డాటా బేస్‌ను సిద్ధం చేస్తారు. ఈ ప్రక్రియలో అమెరికాలో నివసిస్తున్న 26 లక్షల మంది భారత సంతతి ఓటర్లలో 10 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే ముప్పు ఉందని అంచనా వేస్తున్నారు. నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్నది. ఈ ప్రక్రియ నిర్వహణను ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ)కి ట్రంప్ అప్పగించారు. ఈ ప్రక్రియలో 50 రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాను పరిశీలించి, అప్‌డేట్ చేస్తారు. ఓటర్ల సమాచారాన్ని వివిధ ప్రభుత్వ రికార్డులతో సరి చూస్తారు. ఓటర్ల జాబితాలను కంప్యూటర్లు ఇమ్మిగ్రేషన్, ఇతర రికార్డులతో సరి చూస్తాయి. ఒక పేరు లేదా సమాచారం రికార్డులతో సరిపోలకపోతే, ఆ ఓటర్ వివరాలను పునఃతనిఖీ చేస్తారు. అలాంటి వాళ్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించే ప్రమాదముంది.

భారతీయులపైనే ఎక్కువ ప్రభావం ఎందుకు?

న్యూయార్క్, న్యూజెర్సీ, కాలిఫోర్నియా, టెక్సాస్ లాంటి రాష్ట్రాల్లో భారత సంతతి ఓటర్లు, వారి రాజకీయ ప్రభావం చెప్పుకోదగ్గ ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఓటర్ల వెరిఫికేషన్, నమోదు ప్రక్రియ నిబంధనలు ప్రతి రాష్ట్రానికీ వేర్వేరుగా ఉన్నాయి. అయితే తాజా ప్రక్రియలో రికార్డులను పరిశీలిస్తుండటంతో భారత సంతతి ఓటర్లు కూడా స్క్రూటినీ చేయబడతారు. భారత సంతతి ఓటర్ల ఓటింగ్ సరళిని కూడా తాజా ప్రక్రియలో పర్యవేక్షించవచ్చని తెలుస్తున్నది. అయితే ఎంత మంది పేర్లను వాస్తవంగా తొలగిస్తారనేది ప్రక్రియ పూర్తయిన తర్వాతే తెలుస్తుంది. మరోవైపు ఓటర్ గుర్తింపు కార్డును దేశవ్యాప్తంగా అమలు చేయాలని ట్రంప్ సర్కార్ భావిస్తున్నది. అమెరికన్ ఓటర్ అర్హత చట్టం ప్రతిపాదిత బిల్లు ద్వారా ఓటర్ల రిజిస్ట్రేషన్, ఓటింగ్ నిబంధనలను కఠినం చేయాలని యోచిస్తున్నది.

# మెట్రో రంగంలో భారత్ మరో మైలురాయి

మొదటి తరువాయి



న్యూఢిల్లీ

మెట్రో రైలు రంగంలో భారత్ మరో భారీ మైలురాయిని అందుకోబోతున్నది. రాబోయే రెండేళ్లలో అమెరికా ను వెనక్కి నెట్టి చైనా తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారత్ అవతరించనుంది. ఈ విషయాన్ని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ తెలిపారు. ఒకప్పుడు కేవలం కొన్ని నగరాలకే పరిమితమైన మెట్రో సేవలు ఇప్పుడు దేశంలోని 26 నగరాలకు విస్తరించాయని మంత్రి చెప్పారు.రాబోయే రోజుల్లో కొత్త మార్గాలు పెద్ద ఎత్తున అందుబాటులోకి రానుండటంతో భారత్ మెట్రో నెట్‌వర్క్ మరింత వేగంగా పెరగనుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో అధికారంలోకి వచ్చిన సమయంలో దేశంలో కేవలం 5 నగరాల్లో 245 కిలోమీటర్ల మేర మాత్రమే మెట్రో రైలు మార్గాలు అందుబాటులో ఉండేవని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, దేశవ్యాప్తంగా 26 నగరాల్లో సుమారు 1,170 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. గడిచిన 12 ఏళ్లలోనే దేశ మెట్రో నెట్‌వర్క్ దాదాపు ఐదు రెట్లు పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మెట్రో విస్తరణకు పెద్దపీట వేయడంతో కొత్త నగరాల్లోనూ మెట్రో రైలు ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా ఉంది. చైనా అగ్రస్థానంలో ఉండగా.. అమెరికా రెండో స్థానంలో ఉంది. ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులు పూర్తవుతూ, నిర్మాణంలో ఉన్న మార్గాలు అందుబాటులోకి వస్తే రెండేళ్లలో అమెరికాను భారత్ అధిగమించే అవకాశం ఉందని మనోహర్ లాల్ అన్నారు.రాబోయే రెండేళ్లలో అమెరికాను అధిగమించి చైనా తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని తాను భావిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు.

# కొత్త ప్రపంచ పటంపై భారత్ అభ్యంతరం

**--జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను అధికారిక పటం ప్రకారమే చూపాలి**
**-ఐరాస ప్రతిపాదనపై విదేశాంగ శాఖ స్పష్టీకరణ**
**-సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలపై నిర్ణయాలేవీ లేవు**
**-దేశాల వాస్తవ భూభాగ వైశాల్యాన్ని చూపడమే లక్ష్యం**
**-భారత భూభాగాన్ని తప్పుగా చూపించే అవకాశం ఉందని ఆందోళన**
**-సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపై భారత్ స్పష్టమైన వైఖరి**
**-భూభాగ వైశాల్యం ఆధారంగా రూపొందించే పటానికి భారత్ మద్దతు**



న్యూఢిల్లీ

ఐక్య రాజ్య సమితి(ఐరాస) కొత్త ప్రపంచ పటంపై భారత్ తన వైఖరిని స్పష్టం చేసిది. ఐరాస ప్రతిపాదన ఏదైనా నిర్దిష్ట పటాన్ని గుర్తించినట్టు కాదని భారత విదేశాంగ శాఖ ఆదివారం తెలిపింది. ఆ ప్రతిపాదనలో దేశాల సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలు లేదా వాటి పేర్లపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదంది. ప్రతి దేశ వైశాల్యం దాని వాస్తవ పరిమాణానికి అనుగుణంగా కనిపించేలా ప్రపంచ పటాన్ని ప్రదర్శించడమే ఐరాస ప్రతిపాదన ఉద్దేశం.ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్, లద్దాఖ్ సహా భారత భూభాగం మొత్తాన్ని భారత అధికారిక పటం ప్రకారం చూపించాలని ఐరాసను భారత్ కోరింది. తమ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపై తమ వైఖరి స్పష్టమైనదని, అచంచలమైనదని విదేశాంగ శాఖ పేర్కొన్నది. వాస్తవానికి దేశాలను వాటి సాపేక్ష భూభాగ వైశాల్యం ప్రకారం చూపించే పటాల వినియోగ ప్రతిపాదనకు భారత్ అనుకూలంగా ఓటేసింది. అయితే అలాంటి పటాల్లో భారత భూభాగాన్ని తప్పుగా చూపించే అవకాశం ఉందని భారత్ ఆందోళన చెందుతున్నది.

## జల యుద్ధానికి సిద్ధం కండి

ప్రయత్నం చేయడం లేదనే విషయం ఎన్డీఎస్ఏ ప్రకటనతో స్పష్టమైందని కేసీఆర్ అన్నారు. మేడిగడ్డ వద్ద చిన్నపాటి మరమ్మతులు చేసి కాళేశ్వరాన్ని వినియోగంలోకి తెస్తే సుమారు 13 జిల్లాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని, అయినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. 90 శాతం పూర్తయిన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేయడాన్ని సహించేది లేదన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా తెలంగాణ పంటలకు విడుదల చేయకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని చెప్పారు. గోదావరికావేరి నదుల అనుసంధానం పేరుతో రాష్ట్రానికి నష్టం కలిగించే నిర్ణయాలను వ్యతిరేకించాలని సూచించారు.

హామీలపై నిలదీయా

కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన హామీలను వెయ్యి రోజులు గడిచినా ఎందుకు అమలు చేయలేదని అసెంబ్లీలో ప్రశ్నించాలని కేసీఆర్ అన్నారు. 22ఏ నిషేధిత జాబితాలో పట్టా భూములను చేర్చడంతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో భూములు విక్రయించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని సూచించారు. మిషన్ భగీరథను నిర్వీర్యం చేసి తాగునీటి సమస్యను పెంచారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యను దెబ్బతీసేలా జీఓ 97 తీసుకువచ్చారని విమర్శిస్తూ దాన్ని సభలో ఎండగట్టాలని కోరారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్లపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని చెప్పారు.

ఫార్మాసిటీ, సింగరేణిపైనా పోరాటం

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫార్మాసిటీని రద్దు చేసి, ఫ్యూచర్ సిటీ పేరుతో పేదల భూములను రియల్ ఎస్టేట్ దందాకు ఉపయోగిస్తున్నారని కేసీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల విక్రయాలు, సింగరేణిలో అవినీతి, మెట్రో రైలు నిర్వహణను ప్రభుత్వ పరిధిలోకి తీసుకోవడం వంటి అంశాలపై సభలో నిలదీయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, గురుకులాల్లో విద్యార్థుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థ క్షీణత, మహిళలపై నేరాలు, శాంతిభద్రతల వైఫల్యం, అవినీతి, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉభయ సభల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

## ఉద్యోగుల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

మొదటి తరువాయి

కుటుంబ సభ్యులు, డిపెండెంట్ల ఆరోగ్య భద్రత కోసం తీసుకొచ్చిన నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా ఉద్యోగులు ఎదురుచూ స్తున్న సమస్యను మానవీయ కోణంలో పరిష్కరిం చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వంలో పనిచే స్తున్న ఉద్యోగులంతా తమవారేననీ, వారు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, డిపెండెంట్లు గానీ అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురికాకూడదన్న ఉన్నతమైన ఆశయంతోనే అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం రూపకల్పన, విధివిధానాల విషయంలో ఉద్యోగ సంఘాలతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వివరించారు. ఉద్యోగుల గురించి మానవీయ కోణంలో ప్రజాప్రభుత్వం తెచ్చిన పథకాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు.

# మెహిదీపట్నం ఆటో ర్యాలీ నిర్వహించారు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 6**
బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా మెహిదీపట్నం డివిజన్ పరిధిలో ఆటో ర్యాలీ నిర్వహించ పడింది ఈ కార్యక్రమంలో
నిర్వాహకులు: సి. సంజయ్ మెట్టు నటరాజ్ అశోక్ ముదిరాజ్ నాంపల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్, పాటు పలువురు నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలందరూ పాల్గొని ఆటో ర్యాలీని విజయవంతం చేశారు

# కారేపల్లిలో వైభవంగా మేదరి కులస్తుల వనభోజనాలు



**సింగరేణి ప్రతినిధి, సెప్టెంబర్ 06 (వార్త సంధ్య ):**
కారెపల్లి మేదరి సంఘం,మేదరి కులస్తుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస వనభోజన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, ఐక్యతా వేడుకగా నిర్వహించారు. ఉదయాన్నే కులదైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సమేతంగా ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమానికి తరలివచ్చారు.అందరూ ఒకే చోట చేరి ఆత్మీయ కలయికల మధ్య విందు ఆరగించారు. ఈ సందర్భంగా మేదరి సంఘం నాయకులు మాట్లాడుతూ... సమాజంలో మేదరి కులస్తుల ఐక్యతను చాటడానికి,పరస్పరం సహకరించుకోవడానికి ఇటువంటి వనభోజనాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అలాగే తమ వృత్తి పరమైన సమస్యలు,కులస్తుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం కులస్తులు శ్రీరాములు,రవి,రఘు పిల్లి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ,రాంబాబు ప్రతినిధులు,పెద్దలు, మహిళలు, యువకులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా సందడిగా గడిపారు.

# తుమ్మనపల్లిలో వైభవంగా శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు

**- కృష్ణాష్టమి వేడుకలను ప్రారంభించిన ఎస్సై, ఎంఈఓ..**
**- భక్తిశ్రద్ధలతో ముగిసిన త్రైత సిద్ధాంత సేవాసమితి ఉత్సవాలు..**




**సెప్టెంబర్ 7 హుజురాబాద్ వార్తా సంధ్య**
హుజురాబాద్ మండల పరిధిలోని తుమ్మనపల్లి గ్రామంలో త్రైతఎ సిద్ధాంత భగవద్గీత ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి శ్రీకృష్ణుడి ప్రతిమను కొలువుదీర్చారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి జ్ఞాన రీత్యా ప్రత్యేక పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పురవీధుల్లో శ్రీకృష్ణుడి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఈ శోభాయాత్రను హుజూరాబాద్ ఎస్సై రవి,ఎంఈఓ శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ... దేవుడే మానవరూపంలో అవతరిస్తే భగవంతుడని అంటారని, అలాంటి పూర్ణావతారుడైన శ్రీకృష్ణుడిని అందరూ దైవంగా గుర్తించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పౌర్ణమి, అమావాస్యల మధ్య అష్టమి తిథిన జన్మించిన శ్రీకృష్ణుడు జ్ఞాన-అజ్ఞానాలకు వారధిగా నిలిచారని, ఆ జ్ఞానాన్ని అందరికీ తెలియజెప్పేందుకే ఈ 'ఊరు ఎరిగింపు' నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సభ్యులు శ్రీధర్, వేణు, పృథ్వీ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజయ్య, నక్షత్ర రెడ్డి, ఉమాదేవి, దివ్య, లీలారాణి, ఉషారాణి, ఆరాధ్య, హానితో పాటు ప్రబోధ సేవాసమితి ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సింగ్ స్వైన్ మెమోరియల్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవం ఎంపీ ఈటల రాజేందర్ హాజరు

**వార్తా సంధ్య కూకట్‌పల్లి:**
కూకట్‌పల్లిలోని ఆకార్ ఆశా హాస్పిటల్‌లో నర్సింగ్ స్వైన్ మెమోరియల్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ (సిల్వర్ జూబ్లీ) వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గత 25 ఏళ్లుగా అట్టడుగు వర్గాలు, దివ్యాంగులు మరియు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలందిస్తున్న నర్సింగ్ స్వైన్ మెమోరియల్ ట్రస్ట్ కృషి అభినందనీయమని కొనియాడారు. పాతికేళ్ల పాటు నిరంతరాయంగా సమాజ సేవ చేయడం గొప్ప



విషయమని, ఇలాంటి సేవా సంస్థలకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఆకార్ ఆశా విధానం ద్వారా ఉచిత వైద్య చికిత్స, పునరావాస సేవలు అందిస్తూ శారీరక వైకల్యం ఉన్నవారి జీవితాల్లో వెలుగులు నింపడం ప్రశంసనీయమన్నారు. ప్రత్యేక పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం ద్వారా సమాజంలో గౌరవప్రదమైన జీవితం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ఈటల రాజేందర్‌ను ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు నందనం దివాకర్, కేపీహెచ్‌బీ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వినోద్ గౌడ్, డివిజన్ నాయకులు కోటేశ్వరరావు, వరలక్ష్మి, సూరిబాబు, మురళి, వైద్యులు, సిబ్బంది, ప్రత్యేక పిల్లలు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.. లేదా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి





**వార్తా సంధ్య కూకట్ పల్లి:**
అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శాసనసభకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేస్తూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్?పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూకట్?పల్లి వై జంక్షన్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరినా స్పందించకపోవడం దారుణమన్నారు. "అసెంబ్లీకి రావడం ఇష్టం లేకపోతే కేసీఆర్ తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి ఫామ్‌హౌస్‌కే పరిమితం కావాలి" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న ముఖ్యమంత్రిని రాజకీయంగా ఎదుర్కోలేకనే, ప్రజల దృష్టిని మరల్చేందుకు బీఆర్ఎస్ నేతలు రోడ్లపైకి వచ్చి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని, వాటిని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షానికి ఉన్న బాధ్యతను గుర్తించి, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరిపేందుకు ప్రతిపక్షం ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్?పల్లి నియోజకవర్గానికి చెందిన వివిధ విభాగాల కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నిరసన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ధర్నా

**వార్తా సంధ్య కూకట్‌పల్లి:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై 420 అడుగుల భారీ ఫ్లెక్సీ పట్టుకుని నిరసన తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలు మౌలిక సదుపాయాల కోసం తీవ్ర




ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తాగునీటి సరఫరా వేళలు తగ్గడం, కలుషిత నీరు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. వీధి దీపాలు వెలగకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు భయందోళనల నడుమ కాలం గడుపుతున్నారన్నారు. పేదలకు వైద్య సేవలు అందించే బస్తీ దవాఖానాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. వైద్యులు, సిబ్బందికి జీతాలు అందక, మందుల కొరతతో పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బస్తీ దవాఖానాలను పునరుద్ధరించి, సిబ్బందికి జీతాలు చెల్లించి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు గడిచినా నెరవేర్చలేదని విమర్శించారు. రాజకీయ కక్షలు పక్కనపెట్టి తక్షణమే ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, లక్ష్మీనారాయణ, మోలుగు ఆనంద్ రావు, అశ్వంత్, బొట్టు విష్ణుతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాధనం తీసుకుంటూ.. ప్రజలకు దూరంగా!

**-కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి**
**-ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించలేకపోతే పదవిలో ఎందుకు?**
**- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్**

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 6.**
ప్రజాధనంతో జీతభత్యాలు పొందుతూ.. ప్రజలకు, శాసనసభకు దూరంగా ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరించారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్‌ను శాసనసభలో ప్రతిపక్ష నేత పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహా ధర్నాలో నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిగా ప్రజల మధ్య ఉండాల్సిన కేసీఆర్ ప్రజలకు, శాసనసభకు దూరంగా ఉండటం సరికాదన్నారు. ప్రజల సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత బాధ్యతను విస్మరించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు.
పదేళ్ల పాలన.. వందేళ్ల విధ్వంసం
గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి కంటే విధ్వంసమే ఎక్కువగా జరిగిందని నవీన్ యాదవ్ ఆరోపించారు. పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వం ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.
ప్రజాపాలనలో అభివృద్ధి పరుగులు
కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని నవీన్ యాదవ్ తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

వార్త సంధ్య


# సంపాదకీయం

## మద్యం ఆదాయంతోనా మనుగడా?




ప్రభుత్వానికి ఆదాయం రావడం తప్పు కాదు. కానీ ఆ ఆదాయానికి మూలం ఏమిటన్నదే అసలు ప్రశ్న. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే మద్యం అమ్మకాలపై ప్రభుత్వ ఖజానాలు ఆధారపడాల్సిన పరిస్థితి వస్తే.. అది కేవలం ఆర్థిక అంశంగా చూడగలమా? ఒకవైపు మద్యపానాన్ని తగ్గించాలని ప్రచారం చేస్తూనే.. మరోవైపు మద్యం అమ్మకాల ద్వారా భారీగా ఆదాయం సమకూర్చుకోవడం ప్రభుత్వ విధానాల్లో కనిపిస్తున్న వైరుధ్యాన్ని బయటపెడుతోంది. మద్యం విక్రయాలు పెరిగితే ఖజానా నిండొచ్చు. కానీ అదే సమయంలో కుటుంబాలపై ఆర్థిక భారం పెరగడం, ఆరోగ్య సమస్యలు తీవ్రమవడం, సామాజిక సమస్యలు ఉత్పన్నం కావడం జరుగుతుంటే.. ఆ ఆదాయాన్ని అభివృద్ధికి విజయంగా ఎలా పరిగణించాలి? ప్రజల అవసరాల నుంచి వచ్చే ఆదాయం ఒక ఎత్తయితే.. ప్రజల బలహీనత నుంచి వచ్చే ఆదాయం మరో ఎత్తు. అయితే ప్రశ్న ఒక్కటే –ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థకు మద్యం ఎంతకాలం ప్రధాన ఆధారంగా ఉండాలి? ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం కంటే మద్యం ఆదాయానికే ప్రాధాన్యం ఇస్తున్నామా? అనేది ఆలోచించాలి. భారతదేశంలో ఏ రాష్ట్ర బడ్జెట్ చూసినా, ఏటా ఆదాయ వనరుల లెక్కలు తీసినా ఒక చేదు నిజం స్పష్టంగా కనిపిస్తుంది. దేశంలోని మెజారిటీ రాష్ట్రాల ఆర్థిక బండిని నడిపిస్తోంది 'మద్యం' అమ్మకాలే! ఉచిత పథకాలు, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు... ఇలా దేనికైనా సరే, మద్యం ద్వారా వచ్చే ఎక్సైజ్ ఆదాయమే రాష్ట్ర ప్రభుత్వాలకు కామధేనువులా మారిందంటే అతిశయోక్తి కాదు. ఒక రకంగా చెప్పాలంటే, నేడు దేశంలో 'మద్యం అమ్మకాలతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయి' అనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. దేశవ్యాప్తంగా వస్తుసేవల పన్ను అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలకు సొంతంగా పన్నులు పెంచుకునే హక్కులు చాలా వరకు తగ్గిపోయాయి. కానీ, మద్యం, పెట్రోలియం ఉత్పత్తుల జిఎస్‌టి పరిధి నుంచి మినహాయించారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వాలకు అతిపెద్ద అస్త్రంగా మారింది. ఒక విధంగా చెప్పాలంటే వరంగా మారిందనే చెప్పాలి. ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడల్లా, బడ్జెట్ లోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వాలు ఎంచుకునే తక్షణ మార్గం మద్యంపై పన్నులు పెంచడమే. బాటిల్ ధర రూ. 1000.. ప్రభుత్వ వాటా రూ. 700! మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వాలు ఏ స్థాయిలో లాభపడుతున్నాయో తెలియజేసే విశ్లేషణ ఇది. మీరు కొనే ప్రతి రూ. 1,000 మద్యం బాటిల్‌పై దాదాపు రూ. 350 నుండి రూ. 700 వరకు పన్నుల రూపంలోనే ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది. అంటే మద్యం అసలు తయారీ ధర, రవాణా ఖర్చుల కంటే దానిపై ప్రభుత్వాలు విధించే పన్నులే రెండు మూడు రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. పండుగల సీజన్‌లో కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే వందల, వేల కోట్ల రూపాయల మద్యం అమ్ముడుపోతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి కోడిపందాలు, విందు వినోదాల కారణంగా పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. పట్టణాల కంటే గ్రామీణ జిల్లాల్లో ఈ సమయంలో విక్రయాలు రెట్టింపవుతాయి. తెలంగాణలో దసరా పండుగ సమయంలో మద్యం విక్రయాలు భారీగా ఉంటాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే డిసెంబర్ ఆఖరి మూడు రోజుల్లో అంటే డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కలిపి దాదాపు రూ. 1,000 కోట్ల నుండి రూ. 1,300 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరుగుతాయి. ప్రతి నిమిషానికి సగటున 90 కి పైగా లిక్కర్ బాటిళ్లు అమ్ముడవుతుంటాయి. ఈ ట్రెండ్ దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉంది. కేరళలో ఓనమ్ పండుగ సమయంలో కేరళ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా కేవలం 10 –12 రోజుల్లోనే దాదాపు వెయ్యికోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగి సరికొత్త రికార్డు సృష్టించాయి. మద్యం ఆదాయంలో టాప్ రాష్ట్రాల విషయానికి వస్తే.. దేశంలో మద్యం వినియోగం, దాని ద్వారా వచ్చే రాబడి ఏటా రికార్డు స్థాయిలను తాకుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు ఇందులో ముందు వరుసలో ఉన్నాయి. దేశంలో తలసరి మద్యం ఖర్చులో అగ్రస్థానంలో ఉంది తెలంగాణ. ఇక్కడ ఏడాదికి సగటున ఒక వ్యక్తి మద్యం కోసం రూ. 11,351 ఖర్చు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వానికి దీని ద్వారా ఏటా రూ. 36,000 కోట్ల పైచిలుకు ఆదాయం లభిస్తోంది. ఇక కర్నాటక విషయానికి వస్తే దాదాపు రూ. 34,000 కోట్ల వార్షిక ఆదాయంతో దేశంలోనే అత్యధిక పన్నులు వసూలు చేసే రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. తమినాడు ప్రభుత్వ యాజమాన్యంలోని 'టాస్మాక్' (ఘూహీూజ) ద్వారా ఏటా రూ. 32,000 కోట్లకు పైగా రాబడి వస్తోందని అంచనా. ఆంధ్రప్రదేశ్ లో తలసరి వార్షిక మద్యం ఖర్చు సగటున రూ. 6,399 గా ఉంది, దీని ద్వారా ప్రభుత్వానికి దాదాపు రూ. 17,500 కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాది, పశ్చిమ రాష్ట్రాల్లో కూడా ఏటా రూ. 12,000 కోట్ల నుండి రూ. 14,000 కోట్ల వరకు ఎక్సైజ్ రాబడి వస్తోంది. ప్రస్తుతం చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత విద్య, వైద్య, రైతు భరోసా, పెన్షన్లు వంటి సామాజిక సంక్షేమ పథకాలకు మద్యం అమ్మకాలే ప్రధాన ఇంధనంగా మారుతున్నాయి. మద్యం ద్వారా వచ్చే ఆదాయం నిలిచిపోతే, ఈ పథకాలను కొనసాగించడం దాదాపు అసాధ్యం అనే పరిస్థితి నెలకొంది. అందుకే ఎన్నికల సమయంలో 'మద్య నిషేధం' అని హామీలు ఇచ్చే రాజకీయ పార్టీలు సైతం, అధికారంలోకి వచ్చాక ఆర్థిక వాస్తవాలను చూసి వెనకడుగు వేస్తున్నాయి. నిబంధనలను సడలిస్తూ, సరికొత్త మద్యం పాలసీలతో అమ్మకాలను మరింత ప్రోత్సహిస్తున్నాయి. మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వాల ఖజానా నిండుతున్న మాట వాస్తవమే అయినా, దీని వెనుక ఒక తీవ్రమైన సామాజిక నష్టం దాగి ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సంపాదనలో అధిక భాగం మద్యం కోసమే ఖర్చవుతోంది. ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా ప్రజల చేతుల్లో డబ్బులు పెడుతూ, మరోవైపు మద్యం ద్వారా ఆ డబ్బును ప్రభుత్వాలు తిరిగి లాక్కుంటున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మద్యం అనేది ప్రభుత్వాలకు కేవలం ఒక వ్యసనం కాదు... వ్యవస్థను నడిపించే ఇంధనం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# వాతావరణ మార్పుతో జీవన విధ్వంసం



వాతావరణ మార్పులు, ప్రతికూల ప్రభావాలు ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రాణాంతకంగా కరిగిపోతున్న హిమాలయ హిమానీనదాల నుంచి కేరళలోని పశ్చిమ కనుమల్లో కొండచరియలు విరిగిపడుతున్న ఘటనల వరకు చూస్తూనే ఉన్నాం. మరోవైపు ప్రజలు వినియోగిస్తున్న వివిధ పరికరాల ద్వారా వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా సామాన్య కుటుంబాలతో పోల్చితే, సంపన్న కుటుంబాలే కర్బన ఉద్గారాలను ఏడు రెట్లు ఎక్కువ విడుదల చేస్తున్నాయని అధ్యయనాలు చెప్తున్నాయి. ఫలితంగా సమాజంలోని అందరి జీవితాలను దెబ్బతీస్తున్నాయి. అధికంగా కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్న సంపన్న కుటుంబాలు తమ జీవనశైలిని మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నదిభూమి నుంచి బయటకు వెళ్లాల్సిన వేడికి ఆటంకం ఏర్పడటం ద్వారా భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత పెరుగడాన్ని భూతాపం (గ్లోబల్ వార్మింగ్) అంటారు. బొగ్గు మండించడం ద్వారా ఉత్పత్తయ్యే కర్బన ఉద్గారాలు, అడవుల నరికివేతతో ఏర్పడే గ్రీన్‌హౌస్ వాయువులు భూమి నుంచి బయటకు వెళ్లాల్సిన వేడికి ఆటంకం కలిగిస్తుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ (ఐపీసీసీ) శాస్త్రవేత్తలు, నిపుణుల అధ్యయనంలో కీలక విషయాలను గుర్తించారు. వందేండ్లలో భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత 1.1 సెల్సియస్ పెరిగిందని నిర్ధారించారు. ఇందులో 1.07 సెల్సియస్ ఉష్ణోగ్రత పెరుగుదలకు మనుషుల కార్యకలాపాలే కారణమని అంచనావేశారు. వాతావరణ నివేదికలు చూడండి ముఖ్యంగా 1970 తర్వాత ఉష్ణోగ్రతల పెరుగుదల రేటు మరింత వేగవంతమైందని గుర్తించారు. వాతావరణ మార్పుతో సముద్ర మట్టంతోపాటు సముద్ర ఉపరితల, పెద్ద సరస్సుల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భారీ వర్షపాతం కారణంగా వరదలు సంభవిస్తున్నాయి. కరువు పరిస్థితులు తీవ్రమై పంటలు ఎండిపోతున్నాయి. పర్యావరణ వ్యవస్థల్లో ప్రతికూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల హిమాలయాల్లో హిమానీనదాల క్షీణత తీవ్రం కావడమే ఇందుకు నిదర్శనం. భూతాపంతో పెనుతుఫాన్‌లు అంతకంతకూ ఎక్కువగా, అధిక తీవ్రతతో సంభవిస్తుంటాయి. వేడి గాలులు తరచుగా, ఎక్కువ తీవ్రతతో వీచడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవ ఆరోగ్యం మీద ప్రభావం చూపుతున్నాయి. వాతావరణ మార్పుల వల్ల సున్నితమైన హిమాలయ పర్యావరణ వ్యవస్థ వేగంగా అస్థిరమవుతున్నది. హిమానీనదాల క్షీణతతో కోట్లాది మంది జీవనోపాధికి, నీటి భద్రతకు ముప్పు సంభవించే ప్రమాదం పొంచి ఉన్నది. హిమాలయాల్లో ఉద్భవించే ప్రధానమైన సింధు, గంగా, బ్రహ్మపుత్ర నదుల ప్రవాహంలో తీవ్ర హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. గ్లోబల్ క్లైమేట్ రిస్క్ ఇండెక్స్–2021 ప్రకారం వాతావరణ మార్పుల వల్ల అత్యధికంగా ప్రభావితమవుతున్న ప్రపంచంలోని టాప్ 10 దేశాల్లో భారత్ కూడా ఒకటి. మరోవైపు లండన్‌కు చెందిన అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఓవర్సీస్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ 2021 జూన్‌లో 'ది కాస్ట్స్ ఆఫ్ క్లైమేట్ చేంజ్ ఇన్ ఇండియా' పేరుతో విడుదల చేసిన నివేదిక కూడా సంచలన అంశాలను బయటపెట్టింది. వాతావరణ మార్పుల కారణంగా 2100 నాటికి భారత్ ఏటా జీడీపీలో 3 నుంచి 10 శాతం వరకు కోల్పోయే ప్రమాదం ఉన్నదని స్పష్టంచేసింది. 2040 నాటికి పేదరిక రేటు 3.5 శాతం పెరుగవచ్చని పేర్కొన్నది. వాతావరణ మార్పుల కారణంగా సంభవించే ప్రమాదాలతో ఖర్చులు, సమాజంలో అసమానతలు, పేదరికం కూడా పెరుగుతాయని ఈ నివేదిక వివరించింది. జీవనశైలిలో వస్తున్న మార్పుల కారణంగా భారత్‌లో ఏటా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు నిరంతరం పెరుగుతున్నాయి. వాతావరణ సమాచారం సేకరించండి సమస్యను భిన్న కోణాల్లో పరిశీలించడానికి కార్బన్ ఫుట్‌ప్రింట్ విధానం ఒక మార్గంగా పనికొస్తుంది. కార్బన్ ఫుట్‌ప్రింట్ అంటే ఒక వ్యక్తి, సమాజం, కార్యక్రమం, సంస్థ, సేవ లేదా ఉత్పత్తి కారణంగా వెలువడే మొత్తం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు. ఇందులో కార్బన్ డయాక్సైడ్, మీథేన్ కూడా ఉన్నాయి. ఇక కార్బన్ డయాక్సైడ్‌ను అత్యధికంగా విడుదల చేసే పది దేశాలు ఇవి. చైనా (9.3 జిగా టన్నులు–జీటీ), అమెరికా (4.8), భారత్ (2.2), రష్యా (1.5), జపాన్ (1.1), జర్మనీ (0.7), దక్షిణ కొరియా (0.6), ఇరాన్ (0.6), కెనడా (0.5). అయితే, తలసరి ఉద్గారాలను పరిశీలిస్తే భారత్ ప్రపంచ సగటు కంటే చాలా దిగువన ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా వెలువడే మొత్తం ఉద్గారాల్లో భారత్ వాటా 7.1 శాతం కాగా, భారత్‌లో తలసరి ఉద్గారాలు సుమారు 2.47 టన్నులుగా ఉన్నది. ఇది ప్రపంచ తలసరి సగటు 6.45తో పోలిస్తే చాలా తక్కువ. ఇక్కడ కూడా అభివృద్ధి చెందిన దేశాలకు, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉన్నది. రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమానిటీ అండ్ నేచర్ ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, భారత్‌లో అధికంగా ఖర్చు చేసే సంపన్న కుటుంబాలు, దిగువ స్థాయి కుటుంబాల కంటే దాదాపు ఏడు రెట్లు ఎక్కువగా కార్బన్ ఉద్గారాలను విడుదల చేస్తున్నాయి. దేశంలోని వివిధ సామాజిక–ఆర్థిక వర్గాల్లో అత్యధిక ఉద్గారాలకు కారణమవుతున్న వ్యయాల్లో ఆహారం, విద్యుత్తు రెండు ప్రధాన రంగాలని అధ్యయనం గుర్తించింది. వాతావరణ మార్పులకు తక్కువ కారణం అయినప్పటికీ సామాన్యులు ఎక్కువగా నష్టపోతున్నారు. అందువల్ల, ప్రస్తుత ప్రపంచంలో భూతాపాన్ని ఎదుర్కొనేందుకు సుస్థిరమైన పరిష్కారాలు అత్యంత కీలకం. వాతావరణ మార్పులతో ప్రతికూల పరిస్థితులు ఏర్పడకుండా రెండు విధానాలను అనుసరించాల్సిన అవసరమున్నది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను, వాతావరణ మార్పుల పరిణామాల వల్ల ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు. సమస్య పరిష్కారానికి తగిన విధానాలను ప్రజలు నిత్య జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. కెమిస్ట్రీ కోర్సులు నేర్చుకోండి అలాగే సమాజంలో ఆధునిక సాంకేతికత, సేవ లు, ఆర్థిక వృద్ధి, అభివృద్ధి ఒకవైపు ఉండగా, మరోవైపు పేదరికం, పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలు, సామాజిక వెలివేత, వనరుల క్షీణత సమస్యలు పీడిస్తున్నాయి. ఇది సమాజంలోని తీవ్రమై న వైరుధ్యానికి నిదర్శనం. కాబట్టి పరిష్కార మా ర్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, భాగస్వాములను చేసే విషయంలో ప్రభుత్వాలు, పార్టీలు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి.

# 'జలసంధి' ఎవరి బందీ కారాదు



అమెరికా ఇరాన్ మధ్య ఘర్షణలు మళ్లీ పెరుగుతున్నాయి. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకా రవాణాకు భద్రత లభించడం లేదు. ఎప్పుడు ఏ నౌకపై దాడులు జరుగుతాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో హర్మూజ్ జలసంధిని పూర్తిగా తమ అధీనంలోకి తీసుకురావడానికి ట్రంప్ ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తోంది. హర్మూజ్ జలసంధిలోని మందుపాతరలను పూర్తిగా తొలగించామని ప్రకటించింది. మంగళవారం దక్షిణ ఇరాన్‌లోని తీర ప్రాంతాలతోపాటు హర్మూజ్ వెంబడి లక్షాలపై అమెరికా దాడులు చేసింది. హర్మూజ్ జలసంధి దాదాపుగా తమ నియంత్రణ లోకి వచ్చిందని, దాని పేరును ట్రంప్ జలసంధిగా మారుస్తున్నామని ట్రంప్ ప్రకటించడం విశేషం. ఇంతవరకు ఇరాన్ సైనిక స్థావరాలపైనే భారీగా దాడులు చేసే ట్రంప్ ప్రభుత్వం ఇప్పుడు హర్మూజ్ జలసంధినే ప్రధాన టార్గెట్‌గా చేసుకుని దాడులు చేయడం ప్రారంభించింది. వాణిజ్య నౌకలకు ఎలాంటి ముప్పు రాకుండా రక్షణ కల్పించడానికి ముందుకు వస్తోంది. ఒకే రోజులో సుమారు 18మిలియన్ బ్యారెళ్ల చమురును తరలిస్తున్న 40 వాణిజ్య నౌకలకు అమెరికా సైన్యం రక్షణ కల్పించి హర్మూజ్ జలసంధినుంచి సురక్షితంగా తరలించడం ప్రత్యేకించి చెప్పుకోతగ్గది. ఇలాంటి అవాంతరాలు లేకుండా తమ ఇంధన నిల్వలను, ఇతర ముఖ్యమైన అవసరాలను సురక్షితంగా రవాణా చేసుకునేందుకు ప్రపంచ దేశాలు ప్రత్యామ్నాయ ఇంధన రవాణా మార్గాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు సాగుతున్నాయి. భవిష్యత్తులో హర్మూజ్ జలసంధి అవసరం తగ్గి, దానిపై ఇరాన్ నియంత్రణ లేదా ప్రభావం తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇరాన్‌కు హర్మూజ్ జలసంధి అత్యంత శక్తివంతమైన వ్యూహాత్మక ఆయుధంగా కొనసాగుతోంది. అందుకనే భారత్ వంటి తటస్థ దేశాల నౌకలను కూడా ఇరాన్ లక్ష్యంగా చేసుకుంటోంది. ఇందులో భాగంగా రోజుకు 10 లక్షల బ్యారెళ్ల వరకు చమురును ఎర్ర సముద్రంలోని అకాబా పోర్టుకు తరలించే పైప్‌లైన్‌ను నిర్మించాలని భావిస్తున్నాయి. అంతేకాకుండా బాగ్దాద్ మీదుగా మధ్యధరా సముద్రం వరకు వెళ్లే పాత చమురు పైప్‌లైన్‌ను మరమ్మతు చేస్తోంది. ఏదిఏమైనా హర్మూజ్ జలసంధిపై ఇరాన్ శాశ్వత నియంత్రణ సాధించే అవకాశం ఉండకూడదు. ప్రపంచ ఇంధన సరఫరాలను తన ఇష్టానుసారం ఆపివేస్తూ లేదా బెదిరిస్తూ దేశాలను ఒత్తిడికి గురిచేసే పరిస్థితి ఉండకూడదు. అమెరికా ఇరాన్ మధ్య ఉన్న ప్రతిష్టంభనకు తక్షణ పరిష్కారం కనిపించకపోవడం, అలాగే ఇజ్రాయెల్ సమస్య కూడా ముగిసే పరిస్థితి లేకపోవడంతో టెల్ అవీవ్ మళ్లీ ఎప్పుడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభిస్తుందో చెప్పలేం. అందువల్ల ప్రపంచ దేశాలు తమ ఇంధన భద్రతను ట్రంప్, నెతన్యాహు లేదా ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జిసి) నిర్ణయాలపై ఆధారపడి ఉండలేవు. అంతేకాకుండా చమురు ఉత్పత్తి చేసే ప్రధాన దేశాల వద్ద తమ చమురు ఆదాయాలను భారీగా ఆర్జించుకోవడానికి బహుశా మరో పదేళ్ల సమయం మాత్రమే ఉండవచ్చు. ప్రపంచ ఇంధన వినియోగంలో విద్యుదీకరణ, పునరుత్పాదక ఇంధనాల వాటా, క్రమంగా పెరుగుతున్నందున, పెట్రో డాలర్ల యుగం ముగిసే దశకు చేరుకుంటోంది. అందుకే హర్మూజ్ జలసంధి సమస్యను తగ్గించడానికి పైప్ లైన్లు, చమురు నిల్వ సదుపాయాలు వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం పెరుగుతోంది. హర్మూజ్ జలసంధిని ఒక వ్యూహాత్మక ఆయుధంగా ఉపయోగించడంలో ఇరాన్ మరీ ఎక్కువగా ముందుకు వెళ్లి ఉండవచ్చు కానీ త్వరలో హర్మూజ్ ప్రాముఖ్యత ఒక చిన్న అధ్యాయంగా మాత్రమే మిగిలిపోవచ్చు. అమెరికా ఇరాన్ పరస్పర దాడులు ముమ్మరం కావడంతో చమురు ధరలు మళ్లీ పెరగడం ప్రారంభించాయి. మంగళవారం (సెప్టెంబరు 2) బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు సుమారు 92 డాలర్లకు చేరింది. బుధవారం కొంత తగ్గి 91 డాలర్లకు చేరుకుంది. ప్రపంచ ఆర్థిక భౌగోళిక, రాజకీయ సంక్షోభాల ప్రభావంతో సరఫరాలో అవాంతరాలు మొదట ఊహించిన దానికంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర కూడా బ్యారెల్‌కు 80 నుంచి 90 డాలర్ల వరకు ఉండవచ్చని, అలా జరిగితే ప్రజలకు రవాణా, ఉత్పత్తి, విద్యుత్ ఖర్చులు పెరుగుతాయి. ముడి చమురు ధరల పెంపు కంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం కనిపించవచ్చు.

వార్త సంధ్య

## జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే పేర్ల మీద అవార్డులు ప్రకటించాలి

- ఉత్తమ పౌరులుగా ఎదగడానికి గురువుల పాత్ర కీలకం
- 394వ ఆది వారాలుగా అంబేద్కర్ కు జ్ఞానమాల సమర్పణ..
- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకు ఘన నివాళులు
- గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



**హైదరాబాద్ వార్తా సంధ్య**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 394వ ఆదివారాలుగా జ్ఞానమాల సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి తల్లిదండ్రుల తర్వాత గురువు అతి ముఖ్యమని, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడంలో గురువు పాత్ర కీలకమని, సాధారణ ఉపాధ్యాయుడు స్థాయి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కృషిచేసి స్త్రీ విద్యా వికాసానికి పునాది వేసిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శ దంపతుల జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తమ ఉపాధ్యాయులకు వారి పేరు మీద అవార్డులను ప్రకటించే ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని నత్తి మైసయ్య అన్నారు. అదేవిధంగా గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, బోడుప్పల్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంకిరాల లక్ష్మీ నరసయ్య, రాపోలు వెంకటేష్, గరుగుల యాకయ్య, యేసు రాజు, గుంజి శ్రీనివాస్, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి బోనాల్లో ఎస్ఐ శోభన్‌బాబు ప్రత్యేక ఆకర్షణ



**ఊకోండి, సెప్టెంబర్ 6 వార్తా సంధ్య**
ఊకోండి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మునుగోడు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. శోభన్‌బాబు ముఖ్యంగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల వేడుకల్లో ఎస్ఐ శోభన్‌బాబు పాల్గొనడంతో గ్రామస్తుల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామస్తులతో కలిసి ఆయన బోనాల కార్యక్రమంలో పాల్గొని పండుగ సందడిలో భాగమయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్ఐ శోభన్‌బాబుకు ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ముత్యాలమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ తరపున భద్రతా చర్యలు చేపట్టడంలో ఎస్ఐ శోభన్‌బాబు ప్రత్యేక శ్రద్ధ చూపారు. దీంతో బోనాల వేడుకలు ప్రశాంతంగా, వైభవంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

## హత్య యత్నం చేసినట్లుగా రుజువు కావడంతో పోలీసులు కేసు నమోదు




**మంథని, వార్తా సంధ్య**
మంథని మండలం ఆరేంద గ్రామ నివాసి గాడేపు చిన్న బాలయ్య పై మంథని పోలీస్ స్టేషన్ లో పుల్లూరి శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం క్రైమ్ నెంబర్ 203/2026 సెక్షన్109 బిఎన్ఎస్ అటెంప్ట్ మర్డర్ కింద ఆ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన భార్యతో అక్రమ సంబంధం ఉన్నదనే అనుమానంతో నిందితుడు గాడేపు చిన్న బానయ్య ఆరేంద గ్రామంలో గురువారం సాయంత్రం సుమారు 9:30 గంటల ప్రాంతంలో మల్లారం ఎస్సీ కాలనీలో పూల్లూరి శ్రీధర్ పై కత్తితో దాడి చేయడంతో ఆ వ్యక్తి ఎడమ చేతితో ఆ దాడిని అడ్డుకున్నాడు. ఆ ఘర్షణలో బాధితునికి తల, ఎడమ చేతిపై తీవ్ర గాయాలవ్వడంతో ఆ వ్యక్తిని మంథని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొచ్చారు. ప్రధమ చికిత్స అనంతరం వైద్యులు తదుపరి చికిత్స కై కరీంనగర్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయం 11:00 గంటలకు నమ్మకమైన సమాచారం మేరకు ఆరేంద గ్రామంలో నిందితుడు బాలయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని నేరంలో ఉపయోగించిన కత్తిని పంచనామా చేసి అరెస్టు చేశారు. ప్రిన్సిపాల్ ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మంథని కోర్టులో హాజరు పరచగా నిందితున్ని జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు..

# అసెంబ్లీ సమావేశాల అనంతరం రణరంగంలోకి కేసీఆర్ .. లక్షలాది మందితో ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం.

-కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి జలాల ఎత్తిపోతలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కేసీఆర్ నాయకత్వంలోనే మహా పోరాటం.

-అసెంబ్లీలో రేవంత్ వాడే ఆ బజారు భాష వినడానికి కేసీఆర్ వెళ్లాల్సిన అవసరం లేదు.

-ప్రతిపక్ష నాయకుడి భద్రత మీద ఏడుస్తున్న రేవంత్ రెడ్డి.. కనీసం వార్డు మెంబర్ కూడా కాని తన తమ్ముడు తిరుపతి రెడ్డికి 4 గురు గన్‌మెన్లు పెట్టి రూ.40 కోట్లు ఎలా ఖర్చు పెడుతున్నాడు.

-30 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం సభను స్తంభింపజేస్తాం.. దమ్ముంటే అసెంబ్లీని నెల రోజులు నడపాలి.

-నాడు ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు లాంటి నేతలను సభలో అవమానిస్తే.. వారు అసెంబ్లీని బహిష్కరించి, ప్రజాక్షేత్రంలో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రులుగా అడుగుపెట్టారు.. కేసీఆర్ ది కూడా అదే బాట.

-దేవుళ్ల మీద ఒట్లు పెట్టి ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ ఎగ్గొట్టినందుకు ముందు రాజీనామా చేయాల్సింది రేవంత్ రెడ్డే.




హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 6.
రేపటి నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవల్లిలో బీఆర్ఎస్ఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం మాజీ మంత్రి,బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలను, పార్టీ భవిష్యత్ కార్యాచరణను ఆయన మీడియాకు వివరించారు.
మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్..
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తవుతున్నా అన్ని వర్గాల ప్రజలకు తీరని ద్రోహమే జరిగింది. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను ఈ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. ప్రజా సమస్యల మీద సమగ్రంగా చర్చించడానికి కనీసం నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నడపాలని బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ పక్షాన గట్టిగా డిమాండ్ చేయాలని నిర్ణయించాం. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద నీళ్లున్నా కావాలనే ఎత్తిపోతలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఏడిపిస్తోంది. కేసీఆర్ 80 శాతం పూర్తి చేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో చిన్న పని పూర్తి చేస్తే 60 టీఎంసీల నీళ్లు వస్తాయి, కానీ ప్రభుత్వం కక్షపూరితంగా దాన్ని గాలికొదిలేసింది. ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా.. రాబోయే రోజుల్లో కేసీఆర్ స్వయంగా లక్షలాది మందితో ప్రత్యక్ష ఉద్యమానికి నాయకత్వం వహిస్తారని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. 22 ఏ కింద వ్యవసాయ భూములను నిషేధిత జాబితాలో పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్న తీరుపై, కరెంట్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ ఫెయిల్యూర్ వంటి అన్ని అంశాలపైనా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం. రాష్ట్రంలో 30 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల వారి భవిష్యత్తు అంధకారమవుతోంది. విద్యార్థుల పక్షాన అవసరమైతే సభను స్తంభింపజేసి అయినా న్యాయం జరిగేదాకా కొట్లాడుతాం. పాలన చేతకాక, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంటే ఆ ఫ్రస్టేషన్‌లో రేవంత్ రెడ్డి కేసీఆర్ రాజీనామా అంటూ కొత్త డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశాడు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, ఆరు గ్యారెంటీలు అమలు చేయనందుకు ముందు రాజీనామా చేయాల్సింది రేవంత్ రెడ్డే. అసలు కేసీఆర్ గురించి మాట్లాడే నైతికత రేవంత్ రెడ్డికి లేదు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రైతుబంధు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ ఇచ్చి ప్రజల గుండెల్లో నిలిచిన మానవీయ నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి వాడుతున్న భాష బజారు భాషను తలపిస్తోంది. బద్మె, పైల్వాన్.. బట్టలిప్పి కొడతాడు, తిర్రేసి కొడతాడు అని అసెంబ్లీలో మాట్లాడటం చూసి సభ్యసమాజం తలదించుకుంటోంది. అలాంటి గౌరవం లేని సభకు కేసీఆర్ వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ చిల్లర ముఖ్యమంత్రితో చర్చల్లో పాల్గొనాల్సిన అవసరం కేసీఆర్ కి లేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలం అందరం ఏకగ్రీవంగా నిర్ణయించాం. కేసీఆర్ తయారు చేసిన సైనికులం మేమున్నాం, మేమడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా రేవంత్ రెడ్డికి లేదు. ప్రతిపక్ష నాయకుడు, రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ భద్రత మీద రేవంత్ రెడ్డికి ఏడుపెందుకు. పక్క రాష్ట్రం ఏపీలో మాజీ సీఎంలకు భద్రత కల్పించడం లేదా. కనీసం వార్డు మెంబర్ కూడా కాని నీ తమ్ముడు తిరుపతి రెడ్డికి 4 గురు గన్‌మెన్లు పెట్టి, భద్రత కోసం 40 కోట్లు ఎలా ఖర్చు పెడుతున్నావో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. చరిత్రలో ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి, ఎన్టీఆర్, చంద్రబాబు లాంటి నేతల పట్ల అసెంబ్లీలో అనుచితంగా ప్రవర్తించినప్పుడు.. వాళ్లు సభను బహిష్కరించి, ప్రజాక్షేత్రంలోకి వెళ్లి మళ్లీ ముఖ్యమంత్రులుగా సభలోకి అడుగుపెట్టిన చరిత్ర ఉంది. కేసీఆర్ పట్ల కూడా కాంగ్రెస్ అలాగే ప్రవర్తిస్తోంది కాబట్టి ప్రజల నుంచే బుద్ధి చెబుతాం. పొద్దున లేస్తే రాష్ట్రాన్ని తెచ్చిన నాయకుడు కేసీఆర్ చావును కోరుకునే రేవంత్ రెడ్డికి మానసిక స్థితి సరిగా లేదు. ఇందిరా పార్క్ దగ్గర రోజూ ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, వీఆర్ఏలు, ఉద్యోగులు ధర్నాలు చేస్తున్నారు. వాళ్లకు సమాధానం చెప్పే దమ్ములేక ఈ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన సమయంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా అని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# సేవాభారతి ఆసుపత్రికి అధునాతన పరికరాలు






-సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అందజేసిన ఎన్జెన్ గ్లోబల్ సంస్థ

**హైదరాబాద్, సెప్టెంబర్ 06 వార్తా సంధ్య**
ఎన్జెన్ గ్లోబల్ సంస్థ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కార్యక్రమం 'ఎన్జెన్ గ్లోబల్ సర్వ్'లో భాగంగా హైదరాబాద్ సీతారాంబాగ్‌లోని సేవా భారతి ఎల్.సీ.హెచ్ గ్రీన్‌ల్యాండ్స్ ట్రస్ట్–డాక్టర్ ఈశ్వర్ చందర్ ఛారిటబుల్ హాస్పిటల్‌కు అధునాతన ఆర్థోపెడిక్, ల్యాపరోస్కోపిక్ శస్త్రచికిత్స పరికరాలను అందించింది. సీతారాంబాగ్‌లోని సేవా భారతి ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్జెన్ గ్లోబల్ సిహెచ్ఆర్ఓ శ్రీనివాస్ అయ్యగారి, సిఎఫ్ఓ, ఎన్జెన్ గ్లోబల్ సర్వ్ హెడ్ అరవింద్ శ్రీనివాసన్, డైరెక్టర్ అమృత పరికరాలను ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వేద ప్రకాశ్, సేవా భారతి రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు రామమూర్తి ప్రభల, లయన్స్ క్లబ్ ప్రతినిధి విద్యా భూషణ్ సమక్షంలో అందజేశారు. డాక్టర్ వేద ప్రకాశ్ మాట్లాడుతూ ఈ పరికరాలతో ఆసుపత్రిలో శస్త్రచికిత్సల సామర్థ్యం మరింత పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా తక్కువ ఆదాయ వర్గాలు, వైద్య బీమా లేని కుటుంబాలకు నాణ్యమైన శస్త్రచికిత్స సేవలు అందించేందుకు ఇవి దోహదపడతాయని అన్నారు. ఆర్థోపెడిక్ పరికరాలతో ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, లిగమెంట్ గాయాల చికిత్సతో పాటు పలు ఆర్థోపెడిక్ విధానాలు నిర్వహించవచ్చని తెలిపారు. ల్యాపరోస్కోపిక్ పరికరాలతో అపెండిక్స్, గాల్‌బ్లాడర్ శస్త్రచికిత్సలతో పాటు తక్కువ కోతతో చేసే మినిమల్లీ ఇన్వేసివ్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సేవా భారతి ఆసుపత్రికి అందించిన విరాళానికి ఎన్జెన్ గ్లోబల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అరవింద్ శ్రీనివాసన్ మాట్లాడుతూ 'ఎన్జెన్ గ్లోబల్ సర్వ్' ద్వారా అవసరమైన శస్త్రచికిత్స వైద్య సేవలను మరింత అందుబాటులోకి, అందుబాటు ధరల్లోకి తీసుకురావడంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు. శ్రీనివాస్ అయ్యగారి మాట్లాడుతూ వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్న కుటుంబాలకు నాణ్యమైన శస్త్రచికిత్స సేవలను చేరువ చేయడంలో సేవా భారతికి మద్దతు అందించడం సంతోషంగా ఉందన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, వార్తా సంధ్య**
అనారోగ్యాలతో బాధపడుతున్న పార్టీ కార్యకర్తలు,అభిమానుల కుటుంబ సభ్యులను ఆదివారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి వారి గృహాలకు వెళ్లి పరామర్శించారు.పార్టీ ఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్ తండ్రి పాండురంగశీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఖేడ్ మున్సిపల్ పట్టణానికి చెందిన సిర్గాపూర్ వాస్తవ్యులు రిటైర్డ్ హెడ్మాస్టర్ సోమా విట్టల్ గారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా వారిని పరామర్శించారు.ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అవుటి శంకర్ ముదిరాజ్ మామ రిటైర్డ్ గ్యాంగ్ మెన్



లక్ష్మయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు.వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ బుజ్జి,మాజీ ఎంపీపీ సత్యనారాయణ,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్,మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూమయ్య,సామిల్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఇరాన్‌లో ఆయిల్ ట్యాంకర్ పేలుడు.

**-11 మంది మృతి.. ఏడుగురికి గాయాలు**



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 6 వార్తా సంధ్య**

ఇరాన్‌లో భారీ పేలుడు సంభవించి 11 మంది మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ ఘటన పశ్చిమ ఇరాన్, కుర్దెస్తాన్ ప్రావిన్స్‌లోని సనందాజ్ కౌంటీని, హమేదాన్ ప్రావిన్స్‌లోని హమేదాన్ కౌంటీని కలిపే రోడ్డు మార్గంలో జరిగింది. ఈ ఘటన విషయంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.ప్రాథమిక సమచారం ప్రకారం.. ఈ రోడ్డు మార్గంలో ఆయిల్ ట్యాంకర్ వెళ్తుండగా బ్రేక్స్ ఫెయిలయ్యాయి. దీంతో ఆయిల్ ట్యాంకర్.. దాని ముందున్న వాహనాలను ఢీకొంది. ఈ క్రమంలో ఆయిల్ ట్యాంకర్ పేలి, మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న కార్లతోపాటు, ఇతర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో భారీ పేలుడు జరిగి, ఆ వాహనాల్లోని 11 మంది మరణించారు. మరో ఏడుగురు గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు అక్కడికి చేరుకుని క్షతగాత్రుల్ని సనందాజ్‌లోని ఆస్పత్రులకు చికిత్స కోసం తరలించారు. ఈ పేలుడు కారణంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ కూడా స్తంభించింది. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బ్రేకులు ఫెయిల్ అవ్వడం కారణంగానే ఈ పేలుడు జరిగిందని భావిస్తున్నారు. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోంది. ఆ తర్వాతే పూర్తి వివరాలు తెలుస్తాయి. మృతులకు సంబంధించిన వివరాలు కూడా తెలియాల్సి ఉంది.

## కొత్త ప్రపంచపటానికి అనుకూలంగా ఓటేసిన భారత్..

**- జమ్మూ కాశ్మీర్, లదాఖ్‌లపై అభ్యంతరం**



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 6 వార్తా సంధ్య**

నూతనంగా రూపొందించిన ప్రపంచ పటానికి భారత్ అనుకూలంగా ఓటేసింది. ఐక్యరాజ్యసమితిలో 'కరెక్ట్ ద మ్యాప్' పేరుతో నూతన ప్రపంచ పటానికి మద్దతుగా సెప్టెంబర్ 4న ప్రవేశపెట్టిన తీర్మానానికి ఇండియా అనుకూలంగా ఓటేసింది. ఈ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది.ఇదే సమయంలో ఇండియా అధికారికంగా ప్రకటించిన పటంలో ఉన్నట్లుగానే జమ్మూ కాశ్మీర్, లదాఖ్ ప్రాంతాలు ఇండియాలోనే ఉండేలా చూడాలని ఐక్యరాజ్యసమితిని హెచ్చరించింది. నూతన ప్రపంచ పటంలో ఈ ప్రాంతాలను తప్పుగా చూపించినా, సరిగ్గా లేకున్నా సహించబోమని ఐరాసకు వార్నింగ్ ఇచ్చింది. తాజా ప్రపంచ పటం ఒక దేశ జాతీయ సరిహద్దుల్ని నిర్ణయించలేదని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ప్రకటించారు. అంటే, ఇండియా సరిహద్దులతోపాటు ఏ దేశ సరిహద్దులు కూడా మారమోవు.అయితే, ఇండియాలో కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్మూ కాశ్మీర్, లదాఖ్ ప్రాంతాలను తప్పుగా చూపించకూడదని కూడా ఆయన అన్నారు. ఐరాసలో ఈ తీర్మానాన్ని 193 సభ్య దేశాలకుగాను.. హాజరైన 164 దేశాలు అనుకూలంగా ఓటేశాయి. ఒక్క అమెరికా మాత్రమే ఈ ప్రపంచ పటాన్ని వ్యతిరేకిస్తోంది. కారణం.. కొత్త ప్రపంచ పటంలో అమెరికా కాస్త చిన్నగా కనిపించబోతుండటమే. అలాగే, ఇండియాతోపాటు ఆఫ్రికా ఖండం కాస్త పెద్దగా కనిపించబోతుంది.

## ప్రధాని మోదీకి బెల్జియం ప్రధాని ఇవ్వాలనుకున్న గిఫ్ట్ ఇదే..!



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 6 వార్తా సంధ్య**

భారత ప్రధాని నరేంద్ర మోదీ కోసం బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ప్రత్యేకంగా 'ఇండియా గేట్ ' ఆకృతిలో ఉన్న చాక్లెట్‌ను తయారు చేయించారు. అయితే అది భారత్‌కు తీసుకొచ్చే క్రమంలో మార్గమధ్యలోనే కరిగిపోయి పాడైంది. దాంతో బెల్జియం ప్రధాని ఆ చాక్లెట్‌ను ప్రధానికి ఇవ్వలేకపోయారు.ఈ క్రమంలో భారత్‌లో బెల్జియం దౌత్యకార్యాలయం తాము తయారు చేయించిన 'ఇండియా గేట్ చాక్లెట్' చిత్రాన్ని ఎక్స్ వేదికగా పంచుకుంది. భారత్ పర్యటన సందర్భంగా మోదీకి ఈ వినూత్న కానుకను అందించాలని వెవర్ భావించారు. అయితే భారత్‌కు తీసుకొస్తుండగా కరిగిపోవడంతో అందించలేకపోయారు. మరో ప్రతిరూపం బెల్జియంలో సిద్ధంగా ఉందని, దానిని ఎలాగైనా సురక్షితంగా మోదీకి అందిస్తానని ఆయన చెప్పారు. ఇండియా గేట్‌ను అత్యుత్తమ బెల్జియం చాక్లెట్లతో రూపొందించి మోదీకి కానుకగా ఇవ్వాలని అనుకున్నా. అసలైన ఇండియా గేట్ చెక్కు చెదరకుండా ఉంది. కానీ చాక్లెట్‌తో చేసిన ప్రతిరూపం భారత్‌కు చేరుకునేలోపే పాడైంది' అంటూ వెవర్ సరదాగా వ్యాఖ్యానించారు. తొలి ప్రపంచ యుద్ధ సమయంలో బెల్జియంలో పోరాడిన భారత సైనికుల త్యాగానికి గుర్తుగా ఇండియా గేట్‌ను నిర్మించారు.

# దేశంలోని 8 హైకోర్టులకు చీఫ్ జస్టిస్‌లను నియమించిన కేంద్రం

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 6 వార్తా సంధ్య**

దేశంలోని న్యాయవ్యవస్థలో కీలక నియామకాలు జరిగాయి. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుల మేరకు ఎనిమిది హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నియామకాల వివరాలను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.కొలీజియం సిఫార్సు చేసిన కొద్ది రోజులకే కేంద్రం వేగంగా స్పందించి ఈ నియామక ప్రక్రియను పూర్తి చేయడం గమనార్హం. నియామకాల వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వల్లూరి కామేశ్వరరావును పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అదేవిధంగా బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ రవీంద్ర వి ఘుగే కలకత్తా హైకోర్టుకు నేతృత్వం వహించనున్నారు. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ అగర్వాల్‌ను రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠి బాంబే




హైకోర్టు కొత్త సీజేగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకాల నేపథ్యంలో రాజస్థాన్ హైకోర్టు వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా అసాధారణ రీతిలో తీవ్ర ఆరోపణలు చేయడంతో పెద్ద వివాదం చెలరేగింది. ఈ పరిణామాల తర్వాత ఇప్పుడు అక్కడ పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజయ్ కుమార్ అగర్వాల్‌ను నియమించారు. మిగతా నియామకాలలో పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాను అదే కోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఒడిశా హైకోర్టుకు చెందిన జస్టిస్ కృష్ణ రామ్ మహాపాత్ర ఛత్తీస్‌గఢ్ హైకోర్టు సీజేగా.. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అల్పేష్ యశ్వంత్ కోగ్జే మధ్యప్రదేశ్ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ పుష్పేంద్ర సింగ్ భాటిని జమ్మూ ఛ కశ్మీర్, లదఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది.

# మానవ మూత్రంతో కరుగుతున్న హిమాలయాలు!

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 6 వార్తా సంధ్య**

ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడానికి ప్రతి సంవత్సరం ప్రయత్నించే పర్వతారోహకుల మూత్రం, ప్రతి క్లైంబింగ్ సీజన్‌లో టన్నుల కొద్దీ మంచును కరిగిస్తున్నదని పరిశోధనలు గుర్తించాయి. ఖుంబు హిమానీనదంపై ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఏర్పాటు చేస్తుంటారు. కిచెన్లు, షవర్లు, జనరేటర్లు, వై-ఫై, కొన్ని సందర్భాల్లో వేడిచేసే ఫ్లోర్‌లు వంటి ప్రాథమిక సౌకర్యాలతో కూడిన దాదాపు 1,600 గుడారాలు ప్రతి సంవత్సరం ఈ హిమనీనదంపై వెలుస్తాయి. వీటి ద్వారా ఉత్పత్తి అయ్యే వేడి నేల ఉష్ణోగ్రత పెరుగడానికి కారణమవుతున్నది. 'రీజినల్ ఎన్విరాన్‌మెంటల్ చేంజ్' జర్నల్‌లో నేపాల్, అమెరికన్ శాస్త్రవేత్తల బృందం ప్రచురించిన ఒక అధ్యయనం, ఈ మానవ కార్యకలాపాలు హిమానీనదాన్ని ఏ విధంగా కరిగిస్తున్నాయో, విపత్తుకు ఎలా బాటలు వేస్తున్నాయో చెప్తున్నది. 26 ఆగస్టు 2026న నేపాల్‌ను ఒక భారీ ఆకస్మిక వరద వణికించింది. ఇది గ్రామాలను కొట్టుకుపోయేలా చేసి 1,200 మందికిపైగా ప్రజలను



పొట్టనబెట్టుకున్నది. ఈ విపత్తు మంచు సరస్సు పగలడం వల్ల సంభవించిందని తేలింది. గ్లోబల్ వార్మింగ్, శిలాజ ఇంధనాల వాడకంతోపాటు, మానవ మూత్ర విసర్జన కూడా హిమానీనదం కరుగడానికి ఎలా కారణమవుతున్నదో ఈ కొత్త అధ్యయనం దృష్టి సారించింది. ఎక్కువ ఎత్తులో ఉండటం వల్ల పర్వతారోకులు ఎక్కువ నీరు తాగాల్సి వస్తున్నది. దీనివల్ల వారు ఎక్కువ మూత్ర విసర్జన చేస్తారు. పరిశోధకుల ప్రకారం.. 2023 సీజన్‌లో రోజుకు దాదాపు 6,766 లీటర్ల మూత్రం ఉత్పత్తి అయింది. మూత్రం ఒక్కటే చాలా వేడిని కలిగి ఉంటుందని, ఇది హిమానీనదం గణనీయంగా కరుగడానికి సరిపోతుందని తేలింది. ఆ వేడి పరిమాణం ఎంత మంచును కరిగిస్తున్నదో అంచనా వేస్తూ, ఆ ఒక్క క్లైంబింగ్ సీజన్‌లోనే హిమానీనదం 154 టన్నుల మంచును కోల్పోయిందని పరిశోధకులు తెలిపారు.

**ఇంధనమే అతిపెద్ద కారణం**

మూత్రం కంటే పెద్ద సమస్య బేస్ క్యాంప్‌లో ఇంధన వినియోగం. 2023 సీజన్‌లో వంట, వేడి, విద్యుత్తు కోసం 824 ఎల్పీజీ సిలిండర్లు, 18,935 లీటర్ల కిరోసిన్, 5,130 లీటర్ల గ్యాసోలిన్ ఉపయోగించారు. మానవుల వల్ల జరిగే కరుగుదలలో ఇది దాదాపు 94 శాతం.

# చనిపోయిన 15 రోజులకు బతికొచ్చిన వ్యక్తి

**జైలు నుంచి ఫోన్ రావడంతో ఫ్యామిలీ షాక్!**

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 6 వార్తా సంధ్య**

అంత్యక్రియలు జరిగిన 15 రోజుల తర్వాత ఓ వ్యక్తి సజీవంగా కనిపించాడు. తమ కుమారుడు చనిపోయాడని భావించి అంత్యక్రియలు నిర్వహించగా.. తాజాగా జైలు నుంచి ఫోన్ కాల్ రావడంతో అతను బతికే ఉన్నాడని తెలిసింది. పంజాబ్‌లో ఈ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. పంజాబ్‌లోని కపుర్తలాకు చెందిన రవి కుమార్ అనే యువకుడు ఆగస్టు 5న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఆ తర్వాత తిరిగి ఇంటికి రాలేదు. తండ్రి, సోదరుడు తమకు తెలిసిన ప్రాంతాల్లో గాలించినా అతడి ఆచూకీ లభించలేదు. దీంతో ఆగస్టు 11న కపుర్తలా సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మిస్సింగ్ కేసు నమోదు చేయించారు. ఇదిలా ఉండగా ఓ యువకుడి కాలిపోయిన మృతదేహం లభించినట్లు పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహానికి సంబంధించిన ఫొటోలను వారికి చూపించారు. కుటుంబ సభ్యులతో పాటు మరికొందరు ఆ మృతదేహాన్ని రవి



కుమార్‌దేనని గుర్తించారు. దీంతో తమ కుమారుడు ఇక లేడని భావించిన కుటుంబం ఆగస్టు 13న అతడి అంత్యక్రియలు నిర్వహించింది. తదనంతర కార్యక్రమాలను కూడా పూర్తి చేసింది. ఇలా అంత్యక్రియలు పూర్తయి దాదాపు 15 రోజులు గడిచాయి. సెప్టెంబర్ 2న కుటుంబ సభ్యులకు సెంట్రల్ జైలు సిబ్బంది నుంచి ఫోన్ వచ్చింది. 'రవి కుమార్ అనే వ్యక్తి మా జైలులో ఉన్నాడు' అని వారు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అసలు విషయం ఏంటో తెలుసుకునేందుకు మరుసటి రోజు వారు కపుర్తలా సెంట్రల్ జైలుకు వెళ్లారు. అక్కడ రవి కుమార్‌ను స్వయంగా చూసిన తర్వాతే వారికి నమ్మకం కలిగింది. చనిపోయాడనుకున్న కుమారుడు తమ కళ్లముందు సజీవంగా కనిపించడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అసలేం జరిగిందంటే.. రవి కుమార్‌ను జలంధర్ పోలీసులు సుమారు నెల రోజుల క్రితం లోయిటరింగ్ (అనుమానాస్పదంగా సంచరించడం) సంబంధిత కేసులో అరెస్టు చేసినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం అతడిని కపుర్తలా సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే ఇదే సమయంలో మరో వ్యక్తి మృతదేహాన్ని రవి కుమార్‌దిగా కుటుంబం గుర్తించడం, అతడికి అంత్యక్రియలు నిర్వహించడం ఇప్పుడు పలు ప్రశ్నలకు తావిస్తోంది. మృతదేహాన్ని గుర్తించడంలో పొరపాటు ఎలా జరిగింది? అసలు ఆ మృతదేహం ఎవరిది? అనే విషయాలపై పోలీసులు దర్యాప్తు చేయాల్సి ఉంది. చనిపోయాడని కన్నీళ్లు పెట్టుకున్న కుటుంబానికి.. 15 రోజులకే సజీవంగా తిరిగి కనిపించిన రవి కుమార్ ఉదంతం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# హర్మూజ్‌లో ఆగని ఉద్రిక్తతలు

**-అమెరికా యుద్ధనౌకలపై ఇరాన్ ఎటాక్..!**

**న్యూఢిల్లీ వార్తా సంధ్య**

ఇరాన్- అమెరికా దేశాల మధ్య పరస్పర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఘర్షణలను తీవ్రం చేస్తూ.. ఐఆర్‌జీసీ దళాలు అగ్రరాజ్యానికి చెందిన విమాన వాహక నౌక, డెస్ట్రాయర్‌పై బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడ్డాయి. అమెరికా యుద్ధ నౌకలు హర్మూజ్ లో ఇరాన్ ట్యాంకర్లను అడ్డుకుంటుండడంతో.. వాటిని లక్ష్యంగా చేసుకున్నట్లు టెహ్రాన్ ప్రకటించింది.ఈ దాడుల్లో అమెరికా యుద్ధ నౌకలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఆ తర్వాత అవి హర్మూజ్‌ను విడిచి వెళ్లిపోయాయని తెలిపింది. శనివారం హర్మూజ్‌లోని ఇరాన్ చమురు ట్యాంకర్లపై అమెరికా దాడుల అనంతరం ఐఆర్‌జీసీ ఈ దాడులకు పాల్పడింది. హర్మూజ్‌లో అనధికారిక మార్గాల్లో ప్రయాణిస్తున్న మూడు ట్యాంకర్లను,



అమెరికాకు అనుబంధంగా ఉన్న మరో మూడు నౌకలను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ తెలిపింది. ఇరాన్ నౌకల విషయంలో అమెరికా దూకుడుగా వ్యవహరిస్తూ దాడులు కొనసాగిస్తే తమ నుంచి గట్టి ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఆ దేశ సైనిక నౌకలపై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. గతంలో కంటే తాము ఇప్పుడు మరింత బలంగా ఉన్నామని పేర్కొన్నది. కాగా మరోవైపు ఇరాన్ దాడుల నుంచి తమ నౌకలు సురక్షితంగా తప్పించుకున్నాయని అమెరికా ప్రకటించింది. ఇరాన్ దాడుల్లో తమ సిబ్బందికి ఎటువంటి గాయాలు కాలేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని పేర్కొన్నది. తమ నౌకాదళాన్ని లక్ష్యంగా చేసుకుంటే ఇరాన్ నౌకలపై దాడులు మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించింది.

# పుదీనా, దాల్చినచెక్కతో షుగర్ కంట్రోల్ అవుతుందా?

## - ఈ విషయాలు తెలుసుకోండి



మధుమేహం నిర్ధారణ అయిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం వైద్యులు సూచించిన మందులతో పాటు సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పర్యవేక్షించడం అవసరం. అయితే సోషల్ మీడియాలో మధుమేహాన్ని తగ్గించడానికి వివిధ రకాల ఇంటి చిట్కాలు ప్రచారంలో ఉంటున్నాయి. అలాంటి వాటిలో పుదీనా ఆకులు, దాల్చినచెక్కతో తయారు చేసే కషాయం కూడా ఒకటి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుందని కొందరు చెబుతుంటారు. అయితే దీనిని మధుమేహానికి చికిత్సగా భావించడం సరైనది కాదు.

**పుదీనా-దాల్చినచెక్క కషాయం ఎలా తయారు చేయాలి?**

ఒక కప్పు నీటిలో కొన్ని శుభ్రంగా కడిగిన పుదీనా ఆకులు, చిన్న దాల్చినచెక్క ముక్క వేసి సుమారు 5 నుంచి 10 నిమిషాల పాటు మరిగించాలి. అనంతరం వడకట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగవచ్చు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు ఈ కషాయంలో చక్కెర/ తేనె కలపకుండా తీసుకోవడం మంచిది.

**పుదీనా వల్ల ఏం ప్రయోజనం?**

పుదీనా ఆకుల్లో వివిధ రకాల మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. పుదీనా ఆకులను నీటిలో మరిగించి తీసుకోవడం వల్ల ద్రవాలు అందడంతో పాటు కొందరికి జీర్ణక్రియకు సంబంధించిన స్వల్ప అసౌకర్యం తగ్గినట్లు అనిపించవచ్చు. అయితే పుదీనా కషాయం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తప్పనిసరిగా తగ్గుతాయని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.

**దాల్చినచెక్క షుగర్‌ను తగ్గిస్తుందా?**

దాల్చినచెక్కలోని కొన్ని సమ్మేళనాలు గ్లూకోజ్ నియంత్రణపై ప్రభావం చూపవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే దాల్చినచెక్కను తీసుకోవడం వల్ల మధుమేహం పూర్తిగా అదుపులోకి వస్తుందని లేదా మందులు అవసరం లేకుండా పోతాయని నిర్ధారించేంత బలమైన ఆధారాలు లేవు. కాబట్టి దీనిని వైద్యుడు సూచించిన మందులకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు.

**ఎవరు జాగ్రత్తగా ఉండాలి?**

మధుమేహం కోసం మందులు లేదా ఇన్సులిన్ తీసుకునేవారు ఈ కషాయాన్ని క్రమం తప్పకుండా తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మందులతో పాటు రక్తంలో చక్కెరను తగ్గించే ప్రభావం కలిగితే కొందరిలో షుగర్ స్థాయిలు మరీ తక్కువయ్యే అవకాశం ఉంటుంది. అలాగే దాల్చినచెక్కను అధిక పరిమాణంలో తీసుకోవడం మంచిది కాదు. ఏదైనా ఇంటి చిట్కాను రోజువారీ అలవాటుగా మార్చుకునే ముందు నిపుణుల సలహా తీసుకోవడం సురక్షితం.


**మధుమేహ నియంత్రణకు అసలు ఏం ముఖ్యం?**

మధుమేహాన్ని నియంత్రించడానికి ఒకే ఒక్క ఆహారం, కషాయంపై ఆధారపడటం సరైన పద్ధతి కాదు. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం, వైద్యుడు సూచించిన మందులు, రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం వంటి అంశాలు కీలకం. పుదీనా-దాల్చినచెక్క కషాయాన్ని చక్కెర, తేనె లేకుండా ఒక సాధారణ పానీయంగా తీసుకోవచ్చు. అయితే ఇది మధుమేహాన్ని నయం చేసే మందు కాదు. సోషల్ మీడియాలో కనిపించే ఆరోగ్య చిట్కాలను నమ్మి వైద్యుడు సూచించిన మందులను ఆపడం, మోతాదును మార్చడం మాత్రం చేయకూడదు.

# గుండె జబ్బులకు కేవలం కొలెస్ట్రాల్ మాత్రమే కాదు, ఇది కూడా కారణమే..

## వైద్య నిపుణుల హెచ్చరిక..

గుండె జబ్బుల విషయంలో కొలెస్ట్రాల్ మాత్రమే ప్రధాన కారణమని చాలాకాలంగా భావిస్తూ వచ్చారు. అయితే రక్తనాళాల్లో దీర్ఘకాలికంగా కొనసాగే వాపు (ఇన్‌ఫ్లమేషన్) కూడా గుండె ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతుందని వైద్య పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఈ వాపు ప్రారంభ దశలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకుండా నిశ్శబ్దంగా కొనసాగే అవకాశాలు ఉంటాయి. అయితే రక్తనాళాలు క్రమంగా ఇరుకుగా మారుతున్నప్పుడు గుండె కండరాలకు రక్తప్రసరణ తగ్గి కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. ఇన్‌ఫ్లమేషన్ అనేది గాయం లేదా ఇన్‌ఫెక్షన్ వంటి పరిస్థితులకు శరీర రోగనిరోధక వ్యవస్థ సహజంగా స్పందించే ప్రక్రియ. అయితే ఈ స్పందన దీర్ఘకాలం కొనసాగితే అది శరీరానికి హానికరంగా మారుతుంది. గుండెకు సంబంధించిన రక్తనాళాల్లో నిరంతరం కొనసాగే ఇన్‌ఫ్లమేషన్ ధమనుల లోపలి గోడలకు సూక్ష్మస్థాయిలో నష్టం కలిగిస్తుంది. ఈ దెబ్బతిన్న ప్రాంతాల్లో కొవ్వు పదార్థాలు పేరుకుపోయి ప్లాక్ ఏర్పడుతుంది. కాలక్రమేణా ఇన్‌ఫ్లమేషన్ కారణంగా ఈ ప్లాక్ అస్థిరంగా మారి అకస్మాత్తుగా రక్తనాళం మూసుకుపోయే ప్రమాదాన్ని పెంచుతుంది. దీనివల్ల గుండెపోటు సంభవించే అవకాశం ఉంటుంది.



**అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు..**

అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు రక్తనాళాల్లో దీర్ఘకాలిక వాపుకు కారణమయ్యే అంశాల్లో ఒకటి. శుద్ధి చేసిన చక్కెరలు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఆహారం శరీరంలో ఇన్‌ఫ్లమేటరీ ప్రక్రియలను ప్రేరేపిస్తాయి. అలాగే శారీరక శ్రమ లేకుండా ఎక్కువసేపు కూర్చునే జీవనశైలి రక్తప్రసరణను మందగించి, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను పెంచి శరీరంలో వాపును ప్రోత్సహిస్తుంది. పొగాకు వినియోగం కూడా రక్తనాళాల లోపలి సున్నితమైన పొరను నేరుగా దెబ్బతీస్తుంది. అధిక ఒత్తిడి, తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఒత్తిడి హార్మోన్ల స్థాయిల్లో మార్పులు వచ్చి రోగనిరోధక వ్యవస్థ సమతుల్యత దెబ్బతింటుంది. ఊబకాయం, అధిక రక్తపోటు, టైప్-2 మధుమేహం, కొన్ని ఆటోఇమ్యూన్ వ్యాధులు కూడా శరీరంలో దీర్ఘకాలిక వాపు కొనసాగడానికి కారణమయ్యే ఆరోగ్య పరిస్థితుల్లో ఉన్నాయి. రక్తనాళాల్లో ఇన్‌ఫ్లమేషన్ ప్రారంభ దశలో సాధారణంగా బయటికి కనిపించే ప్రత్యేక లక్షణాలు ఉండవు. అయితే రక్తనాళాలు ఇరుకుగా మారి గుండె కండరాలకు రక్తప్రసరణ తగ్గినప్పుడు ఛాతిలో అసౌకర్యం, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని వైద్యపరంగా యాంజైనా అంటారు. సాధారణ శారీరక కార్యకలాపాలు చేస్తున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా అలసట, తల తిరగడం లేదా గుండె కొట్టుకునే తీరులో మార్పులు కూడా కనిపిస్తాయి.

**చాతిలో తీవ్రమైన నొప్పి..**

ఛాతిలో తీవ్రమైన నొప్పి వచ్చి అది మెడ, దవడ, చేయి లేదా వీపు వైపు వ్యాపిస్తే మాత్రం ఏమాత్రం ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి. అకస్మాత్తుగా ఛాతి నొప్పి రావడం లేదా కారణం తెలియని శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. రక్తనాళాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ఉపయోగపడుతుంది. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు, ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు వంటి పోషకమైన ఆహారాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవచ్చు. క్రమం తప్పకుండా మితమైన స్థాయిలో శారీరక వ్యాయామం చేయడం రక్తప్రసరణను మెరుగుపరచడంతో పాటు ఇన్‌ఫ్లమేటరీ మార్కర్లను తగ్గించడంలో సహాయపడతాయి.

**నాణ్యమైన నిద్రలేకపోతే..**

నాణ్యమైన నిద్ర కూడా గుండె ఆరోగ్యానికి ముఖ్యమే. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం హార్మోన్ల సమతుల్యతకు, శరీర కణాల పునరుద్ధరణకు తోడ్పడుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి రిలాక్సేషన్ టెక్నిక్స్, ధ్యానం వంటి పద్ధతులను పాటించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ధూమపానాన్ని పూర్తిగా మానేయడం, మద్యం తీసుకునే వారు దానిని పరిమితం చేయడం ద్వారా రక్తనాళాలపై పడే హానికర ప్రభావాలను తగ్గించుకోవచ్చు. రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను ఆరోగ్యకరమైన పరిధిలో ఉంచుకోవడం కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కీలకమైన అంశం. ముఖ్యంగా మధుమేహం లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది. శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను అంచనా వేయడానికి సి-రియాక్టివ్ ప్రోటీన్ (సీఆర్‌పీ), ముఖ్యంగా హై-సెన్సిటివిటీ సీఆర్‌పీ (హెచ్ఎస్-సీఆర్‌పీ) వంటి రక్త పరీక్షలను ఉపయోగించవచ్చు. శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ ఉన్నప్పుడు ఈ సూచిక స్థాయిలు పెరుగుతాయి. రక్త పరీక్షలతోపాటు కొరోనరీ కాల్షియం స్కాన్, ఎకోకార్డియోగ్రామ్, కొరోనరీ యాంజియోగ్రఫీ వంటి పరీక్షలను కూడా గుండె రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోయిందా, రక్తప్రసరణకు ఎంతమేర అడ్డంకి ఏర్పడిందో తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు.ూఅఖశీఎఎ

**జీవనశైలిలో మార్పులు..**

ఇన్‌ఫ్లమేషన్‌తో సంబంధం ఉన్న గుండె జబ్బుల నిర్వహణలో జీవనశైలిలో మార్పులు కీలక పాత్ర పోషిస్తాయి. అవసరాన్ని బట్టి స్టాటిన్స్ వంటి కొలెస్ట్రాల్ తగ్గించే మందులను వైద్యులు సూచిస్తారు. ఇవి ప్లాక్‌ను స్థిరంగా ఉంచడంలో, రక్తనాళాల్లో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. రక్తనాళాల్లో తీవ్రమైన అడ్డంకులు ఏర్పడి గుండె కండరాలకు రక్తప్రసరణకు ముప్పు ఏర్పడినప్పుడు వైద్యపరమైన జోక్యం అవసరం అవుతుంది. యాంజియోప్లాస్టీ, స్టెంట్ అమరిక లేదా కొరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (సీఏబీజీ) వంటి చికిత్సా విధానాల ద్వారా గుండెకు రక్తప్రసరణను తిరిగి మెరుగుపరచవచ్చు. యాంజియోప్లాస్టీలో బెలూన్, స్టెంట్ సహాయంతో ఇరుకైన రక్తనాళాన్ని తెరుస్తారు. బైపాస్ శస్త్రచికిత్సలో శరీరంలోని మరో ప్రాంతం నుంచి తీసుకున్న ఆరోగ్యకరమైన రక్తనాళాన్ని ఉపయోగించి, మూసుకుపోయిన భాగాన్ని దాటి రక్తప్రసరణకు కొత్త మార్గాన్ని ఏర్పాటు చేస్తారు. గుండె జబ్బులు తీవ్ర రూపం దాల్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే ముందుగానే ప్రమాద కారకాలను గుర్తించి నియంత్రించడం మరింత ప్రయోజనకరం. ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. గుండెకు సంబంధించిన హెచ్చరిక లక్షణాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించడం దీర్ఘకాలిక గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

# రోజూ అరటిపండు తింటే ఏమవుతుంది..?

## -గుండె ఆరోగ్యం నుంచి జీర్ణక్రియ వరకు ఎన్నో ప్రయోజనాలు!

గుండె ఆరోగ్యానికి మేలు.. అరటిపండ్లలో సమృద్ధిగా ఉండే పొటాషియం శరీరంలో సోడియం సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఆరోగ్యకరమైన రక్తపోటును నిర్వహించడంలో సహాయపడటంతో పాటు గుండె పనితీరుకు కూడా తోడ్పడుతుంది.ద్రవ సమతుల్యతకు తోడ్పాటు.. శరీరంలో ద్రవాలు, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను నిర్వహించడంలో పొటాషియం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాల సాధారణ పనితీరుకు కూడా పొటాషియం అవసరం. అయితే మూత్రపిండాల పనితీరు దెబ్బతిన్నవారిలో పొటాషియం శరీరంలో అధికంగా పేరుకుపోయే అవకాశం ఉంటుంది. అందువల్ల కిడ్నీ వ్యాధి ఉన్నవారు అరటిపండ్లను ఎంత మోతాదులో తీసుకోవాలో వైద్యుడి సలహా మేరకు నిర్ణయించుకోవాలి.జీర్ణక్రియకు సహాయం.. అరటి పండ్లలో ఉండే పీచుపదార్థం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇది మలవిసర్జన సక్రమంగా జరిగేందుకు సహాయపడటంతో పాటు మలబద్ధకం సమస్యను తగ్గించడంలో తోడ్పడవచ్చు. అందుకే రోజువారీ ఆహారంలో తగిన మోతాదులో అరటి పండ్లను చేర్చుకోవచ్చు.తక్షణ శక్తిని అందిస్తాయి.. అరటి పండ్లలో సహజ కార్బోహైడ్రేట్లు, చక్కెరలు ఉండటం వల్ల శరీరానికి త్వరగా శక్తి లభిస్తుంది. అందుకే వ్యాయామానికి ముందు లేదా తర్వాత తీసుకునే ఆరోగ్యకరమైన చిరుతిండిగా వీటిని ఎంచుకోవచ్చు. అలసటగా అనిపించినప్పుడు కూడా అరటిపండు మంచి ఎనర్జీ స్నాక్‌గా ఉపయోగపడుతుంది.విటమిన్లు, ఖనిజాలకు మంచి వనరు.. అరటిపండ్లలో విటమిన్ బి6, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరంలోని సాధారణ జీవక్రియలు, రోగనిరోధక వ్యవస్థ తదితర విధులకు తోడ్పడతాయి. వీటితో పాటు పీచుపదార్థం, పొటాషియం వంటి ఖనిజాలను కూడా అరటిపండ్లు అందిస్తాయి. మొత్తంగా, అరటిపండ్లు పోషక విలువలు కలిగిన ఆరోగ్యకరమైన పండు. అయితే ఏ ఆహారమైనా మితంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు పొటాషియం స్థాయిలను దృష్టిలో ఉంచుకుని వైద్యుడు లేదా డైటీషియన్ సూచన మేరకు అరటిపండ్లను తీసుకోవడం మంచిది.





# బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే కీరదోసను ఇలా తీసుకోండి

ప్రస్తుతం ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో బరువు తగ్గడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడం కోసం చాలామంది సరైన ఆహార ఎంపికల కోసం వెతుకుతున్నారు. అలాంటి వారికి కీరదోస మంచి ప్రత్యామ్నాయంగా నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం, పీచుపదార్థం కలిగిన కీరదోస ఆరోగ్యానికి పలు విధాలుగా ఉపయోగపడుతుంది.

**రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయకారి**

కీరదోసలో నీరు, పీచుపదార్థం, విటమిన్ కె, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులోని పీచుపదార్థం జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా ఉండేందుకు కొంతవరకు దోహదపడుతుంది. అయితే కీరదోస మధుమేహాన్ని నయం చేసే ఆహారం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి వైద్యులు సూచించిన మందులు, ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

**బరువు తగ్గడంలో ఎలా ఉపయోగపడుతుంది?**

కీరదోసలో కేలరీలు చాలా తక్కువగా ఉండటంతో పాటు నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఆకలి నియంత్రణకు సహాయపడటమే కాకుండా శరీరానికి తగిన హైడ్రేషన్‌ను అందిస్తుంది. చిప్స్, వేయించిన పదార్థాలు, అధిక కేలరీల స్నాక్స్‌కు బదులుగా కీరదోసను తీసుకోవడం ద్వారా రోజువారీ కేలరీల వినియోగాన్ని తగ్గించుకోవచ్చు.

అయితే కేవలం కీరదోస మాత్రమే తినడం వల్ల బరువు తగ్గడం సాధ్యం కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన జీవనశైలి అలవాట్లతో పాటు కీరదోసను ఆహారంలో భాగం చేసుకుంటే మెరుగైన ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది

వార్త సంధ్య



## హాటుగా అదరగొట్టిన ప్రియాంక మోహన్..



# రెండు రోజుల్లోనే రూ. 50 కోట్లు..

### -బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న 'మీర్జాపూర్ ది మూవీ'




ప్రముఖ వెబ్ సిరీస్ ఆధారంగా తెరకెక్కిన 'మీర్జాపూర్ ది మూవీ' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. తొలి రోజు మంచి ఓపెనింగ్స్ రాబట్టిన ఈ చిత్రం, రెండో రోజు కూడా అదే హవాను కొనసాగించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమా రెండో రోజు దేశీయ మార్కెట్లో రూ. 31 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లో భారత్‌లో దీని మొత్తం నెట్ కలెక్షన్లు రూ. 56.75 కోట్లకు చేరాయి. కాగా.. కేవలం రెండు రోజుల్లోనే ఈ చిత్రం రూ. 50 కోట్ల మైలురాయిని దాటడం విశేషం. దీని ద్వారా దేశీయ గ్రాస్ వసూళ్లు రూ. 68.20 కోట్లకు చేరుకున్నాయి.ఓవర్సీస్ మార్కెట్‌లోనూ ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. రెండో రోజు విదేశాల్లో రూ. 6 కోట్లు రాబట్టడంతో, ఓవర్సీస్ గ్రాస్ మొత్తం రూ. 10.25 కోట్లకు చేరింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా తొలి రెండు రోజుల్లోనే రూ. 78.45 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించి, రూ. 80 కోట్ల మార్కుకు చేరువయింది. గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ప్రేక్షకులు మరియు విమర్శకుల నుండి పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో థియేటర్లలోకి జనం భారీగా తరలివస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ 'టాక్సిక్', 'హనుమాన్ అంశ్' సినిమాలతో పాటు అర్షద్ వార్సి 'జీవన్ భీమా యోజన' చిత్రాలతో మీర్జాపూర్ పోటీపడుతోంది.

# ఎన్టీఆర్ సినిమాలో అదిరిపోయే స్పెషల్ సాంగ్..

### - భారీ సెట్‌లో ఇద్దరు హీరోయిన్లతో మాస్ ట్రీట్!






యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 'డ్రాగన్' లేదా 'బ్రూస్ లీ' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమా ఇప్పటికే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి సినిమాలతో తనదైన యాక్షన్ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌ను ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోంది. సినిమా కోసం ఓ భారీ స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు భారీ విజువల్స్‌కు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. అదే తరహాలో ఎన్టీఆర్ సినిమాకు కూడా ఆయన స్పెషల్ సాంగ్‌ను భారీ స్థాయిలో డిజైన్ చేస్తున్నట్లు టాక్.ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. పాటలో కనిపించే విజువల్స్ ప్రేక్షకులకు థియేటర్‌లో మాస్ ట్రీట్ ఇచ్చే విధంగా ఉండబోతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.సినిమా కథ, యాక్షన్‌తో పాటు ఈ పాట కూడా హైలైట్‌గా నిలిచేలా ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ స్పెషల్ సాంగ్‌లో ఎన్టీఆర్‌తో పాటు సినిమాలో కథానాయికలుగా నటిస్తున్న రుక్మిణీ వసంత్, మరో హీరోయిన్ కూడా కలిసి స్టెప్పులు వేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్‌కు మాస్ డ్యాన్స్‌లో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీంతో ప్రశాంత్ నీల్ మార్క్ మాస్ మేకింగ్‌కు ఎన్టీఆర్ డ్యాన్స్ జోడైతే ఈ పాట అభిమానులకు పండుగలా ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.ముఖ్యంగా భారీ సెట్స్, గ్రాండ్ కొరియోగ్రఫీ, స్టార్ హీరోతో పాటు ఇద్దరు హీరోయిన్ల పెర్ఫార్మెన్స్‌తో ఈ సాంగ్‌ను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.ఎన్టీఆర్--ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో యాక్షన్ సీక్వెన్స్‌లను అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తారనే విషయం తెలిసిందే. ఈసారి ఎన్టీఆర్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్‌ను మరింత పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కథలోని యాక్షన్ ఎపిసోడ్స్, హీరో క్యారెక్టరైజేషన్, భారీ సెట్స్ సినిమాకు ప్రధాన బలాలుగా నిలుస్తాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్.

# ఆడపిల్లలంటే ఆట వస్తువులు కాదు..

### -అలా చూపిస్తే ఒప్పుకోను..!
### -కాయదు లోహర్ షాకింగ్ కామెంట్స్


ప్రదీప్ రంగనాథన్ నటించిన 'డ్రాగన్' చిత్రంతో హీరోయిన్ కయాదు లోహర్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందుకు ఈ అమ్మడు తెలుగులో అల్లూరి అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా పెద్దగా ఆకట్టుకుకోలేదు. ఇక ఈ చిన్నది ఫంకీ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. కానీ ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రసీమలలో చాలా బిజీగా ఉంది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. మరోవైపు తెలుగులోనూ బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో కాయదు హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కయాదు లోహర్ చేసిన కొన్ని కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో ఆడవాళ్లను చూపించే విధానంపై కయాదు లోహర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.సినిమాల్లో మహిళలను కేవలం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే ఐటెమ్ లా చూపించే ధోరణిని తాను ఒప్పుకోనని తేల్చి చెప్పింది కాయదు. స్పష్టం చేశారు యంగ్ హీరోయిన్ కయాదు లోహర్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడానికో అసభ్యకరమైన సన్నివేశాల్లో నటించే ఆలోచన తనకు అస్సలు లేదని చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అస్సాంలో పుట్టి పెరిగినా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సత్తా చాటుతోంది కాయదు లోహర్. తన అందం, అభినయంతో కుర్రకారులో క్రేజ్ తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన కాయదు లోహర్. 'టైమ్స్ ఫ్రెష్ ఫేస్' పోటీల్లో విజేతగా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించిన కయాదు ఆ తర్వాత నటనారంగం వైపు అడుగులు వేశారు. కన్నడలో 'ముగిల్‌పేటే' చిత్రంతో కెరీర్ ప్రారంభించింది ఈ ముద్దుగుమ్మ ..

# 'ఇరుముడి' నుంచి 'కార్తీకమాసం' వీడియో సాంగ్ విడుదల!




మాస్ మహారాజా రవితేజ హీరోగా, శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' నుంచి మరో క్రేజీ పాట విడుదలైంది. ఇప్పటికే "మల్లెపూల పల్లకి" వీడియో సాంగ్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా మరో పాటను వదిలారు. అయ్యప్ప స్వామి భక్తి దీక్ష విశిష్టతను, ఆధ్యాత్మిక పరివర్తనను అత్యంత హృద్యంగా ఆవిష్కరిస్తూ రూపొందించిన 'కార్తీకమాసం..' అంటూ సాగే పూర్తి వీడియో గీతాన్ని చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక ప్రియులను, ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.ఈ చిత్రంలో రవితేజ పాత్రలో వచ్చే భావోద్వేగాలు, జీవితంలో అలవాటైన చెడు వ్యసనాలను పూర్తిగా మానుకొని, కఠినమైన అయ్యప్ప దీక్షను భక్తిశ్రద్ధలతో ఎలా కొనసాగించారనే పట్టుదలను ఈ పాటలో దర్శకుడు చాలా చక్కగా చూపించారు. ఒక వ్యక్తి తన అంతరాత్మతో పోరాడుతూ ఆధ్యాత్మిక మార్గం వైపు అడుగులు వేసే ప్రయాణానికి ఈ పాట అద్దం పడుతోంది. సినిమాలోని కథాబలానికి ఈ గీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుందని తాజా వీడియో చూస్తే స్పష్టమవుతోంది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ అందించిన బాణీలు ఈ పాటకు ప్రాణం పోశాయి. హృదయానికి హత్తుకునేలా ఉన్న ట్యూన్స్‌తో పాటు, ఈ పాటకు స్వయంగా దర్శకుడు శివ నిర్వాణ అందించిన సాహిత్యం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తి భావాలతో పాటు జీవిత సత్యాలను ప్రతిబింబించేలా ఉన్న ఈ పదాలు శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. రవితేజ నటన, జీవీ ప్రకాష్ సంగీతం, శివ నిర్వాణ సాహిత్యం-దర్శకత్వం అన్నీ కలిసి ఈ పాన్ని ఒక మ్యూజికల్ మాస్టర్‌పీస్‌గా మలిచాయి

# డిసెంబర్‌లో లెగసీ



విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న పొలిటికల్ యాక్షన్ డ్రామా 'లెగసీ'చిత్రాన్ని డిసెంబర్ 4న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. సాయికిరణ్ రెడ్డి దైదా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కలాహి మీడియా సంస్థ నిర్మిస్తున్నది. ఏక్తా రాథోడ్ కథానాయికగా నటిస్తున్నది.శనివారం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ కొత్త పోస్టర్‌ను ఆవిష్కరించారు. అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం వంటి అంశాల నేపథ్యంలో ఇంటెన్స్ పొలిటికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత, నిర్మాతలు: యశ్వంత్ దగ్గుమాటి, సాయికిరణ్ రెడ్డి దైదా.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.